



# విజయభాను







విశాఖపట్నం, శుక్రవారం 17-07-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 268 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఆరు జిల్లాల్లో ఆరోగ్యశ్రీ విస్తరణ సేవలు ప్రారంభం

● రూ.వెయ్యిదాటితే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెస్తాం ● ఆస్పత్రులకు గ్రేడింగ్ విధానం అమలు చేయాలి

● త్వరలో అన్ని జిల్లాలకు ఆరోగ్యశ్రీ అదనపు సేవలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: ఆరోగ్యశ్రీలో మరో నూతన శకానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గురువారం నుంచి మరో ఆరు జిల్లాలకు ఆరోగ్యశ్రీ విస్తరణ సేవలను ప్రారంభించారు. వైద్య ఖర్చులు రూ.వెయ్యిదాటితే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఆరోగ్యశ్రీలో పలు మార్పులు చేసి తొలుత పైలట్ ప్రాజెక్టుగా దీన్ని పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ ఏడాది జనవరి 3 నుంచి అమలు చేస్తున్నారు. తాజాగా విజయనగరం, విశాఖ, గుంటూరు, ప్రకాశం, వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో అమల్లోకి తీసుకు రానున్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిని విస్తృతంగా పెంచుతున్నామని తెలిపారు. ఐదు లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి ఆరోగ్య శ్రీ వర్తింపు చేస్తామని తెలిపారు. ఆస్పత్రులకు గ్రేడింగ్ విధానం అమలు చేస్తామని పేర్కొన్నారు. " కరోనాను కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చిన ఏకైక రాష్ట్రం ఏపీ. వైద్యం కోసం ఎవరూ అప్పులు పాలు కాకూడదు. కోటి 42 లక్షల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చాం. నాడు-నేడుతో ఆస్పత్రుల రూపు రేఖలు మారుస్తామని సీఎం జగన్ తెలిపారు.

వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు చేస్తామని సీఎం తెలిపారు. నెట్‌వర్క్ ఆస్పత్రులకు గత ప్రభుత్వ బకాయిలన్నింటినీ చెల్లించామని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు ఆరోగ్యశ్రీలో 1059 చికిత్సలు ఉంటే..ఇప్పుడు ఆరోగ్యశ్రీని 2200 చికిత్సలకు పెంచామని వెల్లడించారు. త్వరలో అన్ని జిల్లాలకు ఆరోగ్యశ్రీ అదనపు సేవలు వర్తింపు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 27 టీచింగ్ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులు అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు డబ్ల్యూహెచ్‌వో సూచించిన మందులను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.

**నివారణా చర్యలపై మరింత దృష్టిపెట్టాలి..**

కోవిడ్ నివారణా చర్యల పట్ల మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సీఎం వైఎస్ జగన్ సూచించారు. వ్యాక్సిన్ వచ్చేంతవరకూ మనం కోవిడ్‌తో కలిసి జీవించాల్సిందే. కోవిడ్‌పట్ల చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "కోవిడ్ వచ్చిందన్న అనుమానం రాగానే ఏం చేయాలన్న దానిపై అవగాహన ఉండాలి. ఎవరికి ఫోన్ చేయాలి? ఏం చేయాలన్నదానిపై అవగాహన కల్పించాలి. కోవిడ్ పరీక్షా కేంద్రాలు ఎక్కడున్నాయన్నదానిపై అవగాహన కలిగించాలి. 85 శాతం మంది ఇంట్లోనే ఉండి మందులను తీసుకుంటే తగ్గిపోతుంది. ఇళ్లలో ప్రత్యేక గది లేకపోతే కోవిడ్ కేర్ సెంటర్లో ఉండొచ్చు. అన్నిరకాలుగా వారిని బాగా చూసుకుంటాం. వైద్యులు కూడా ఉంటారు. కలెక్టర్లు దీనిమీద

తరువాయి 2లో..

## పర్యావరణ పరిరక్షణలో మనమందరం భాగస్వామ్యం కావాలి

- వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి





గాజువాక: పెరుగుతున్న కాలుష్యం వలన మానవ మనుగడ అసాధ్యం మని, పర్యావరణ పరిరక్షణ లో మనమందరం భాగస్వామ్యం కావాలని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ 86వ వార్డు కూర్మన్న పాలెంలో వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి దామసుబ్బరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ సృజనలు పాల్గొని మాట్లాడారు. ముందుగా విజయసాయిరెడ్డి చేతులమీదుగా పలు ప్రదేశాల్లో మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం నివారణకు తగు చర్యలు తీసు కుంటుందని అన్నారు. ఆదిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారన్నారు. భవిష్యత్ లోఎటువంటి

తరువాయి 3లో..

## భారత ఫార్మా రంగంపై బిల్‌గేట్స్ ప్రశంసలు



వాషింగ్టన్: ప్రస్తుతం ప్రపంచ దేశాలన్ని కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ అభివృద్ధి చేసే పనిలో ఉన్నాయి. భారత్‌తో సహా పలు దేశాల్లో ఇప్పటికే మనుషుల మీద ప్రయోగాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ఫార్మా రంగాన్ని ఆకాశానికెత్తారు. తమ దేశానికే కాక మొత్తం ప్రపంచానికి సరిపడా వ్యాక్సిన్‌లు ఉత్పత్తి చేయగల సత్తా భారత్‌కు ఉందని తెలిపారు. వ్యాక్సిన్ అభివృద్ధి కోసం భారత్‌లో ఇప్పటికే చాలా ముఖ్యమైన పరిశోధనలు జరిగాయని.. ఇతర వ్యాధుల కోసం ఉపయోగించిన పలు కాంబినేషన్‌లతో కరోనాకు వ్యాక్సిన్ రూపొందించడానికి భారత్ ఫార్మా కంపెనీలు కృషి చేస్తున్నాయని తెలిపారు. 'ఇండియాస్ వార్ ఎగెనెస్ట్ ది వైరస్' అనే డాక్యుమెంటరీలో మాట్లాడుతూ బిల్ గేట్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు సాయంత్రం డిస్కవరీ చానెల్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం అవుతుంది.

బిల్ గేట్స్ మాట్లాడుతూ.. 'కరోనా ప్రభావం భారతదేశం మీద కూడా భారీగానే ఉంది. ఎందుకంటే ఇక్కడ జనాభా ఎక్కువ. అలానే పట్టణ ప్రాంతాల్లో జనసాంద్రత అధికంగానే ఉంటుంది. భారతదేశంలో డ్రగ్, వ్యాక్సిన్ కంపెనీలు ఎక్కువగా ఉన్నాయి. భారత్‌లోని ఫార్మా కంపెనీలు ప్రపంచానికి అవసరమయిన వ్యాక్సిన్‌లను భారీ మొత్తంలో ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తున్నాయి. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభమైన తర్వాత భారతదేశంలో ఉత్పత్తి అయినంత భారీగా వ్యాక్సిన్‌లు ప్రపంచంలో మరెక్కడా తయారు కాలేదు. ఇదే కాక బయో ఈ, భారత్(బయోటెక్) వంటి ఎన్నో ప్రసిద్ధ ఫార్మా కంపెనీలు భారతదేశంలో ఉన్నాయి. ఒక్కటి మాత్రం నమ్మకంగా చెప్పగలను. తన ప్రజలకే కాక మొత్తం ప్రపంచానికి సరిపడా కరోనా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారత్ సొంతం' అన్నారు బిల్ గేట్స్. అంతేకాక భారత్ 'కొయిలేషన్ ఫర్ ఎపిడెమిక్ ప్రిపరేడ్‌నెస్ ఇన్నోవేషన్స్'(సీఈపీఐ)లో చేరడం పట్ల గేట్స్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్‌లు తయారు చేసే కంపెనీల కూటమి.

## రాష్ట్రపతిని కలిసిన తెదేపా ఎంపీల బృందం



దిల్లీ: అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అరాచక పాలన చేస్తోందని తెలుగుదేశం పార్టీ ఎంపీలు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. రాజ్యాంగ వ్యవస్థల పరిరక్షణలో జోక్యం చేసుకోవాలని కోరారు. కనకమేడల రవీంద్రకుమార్, గల్లా జయదేవ్, రామ్మోహన్‌నాయుడు, కేశినేని నాని దిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలిశారు. అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ... తాము చెప్పిన విషయాలను రాష్ట్రపతి సావదానంగా విన్నారని, తన పరిధిలో తీసుకోగలిగే చర్యలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రపతి

తరువాయి 2లో..

## ఫార్మాసిటీలో భద్రతా నిర్వహణపై ప్రత్యేక బృందాలు

- జిల్లా కలెక్టరు వి.వినయ్‌చంద్



విశాఖపట్నం : పరవాడ జవహర్ లాల్ నెహ్రూఫార్మాసిటీలో భద్రతా ప్రమాణాల నిర్వహణను పరిశీలించేందుకు నాలుగు బృంధాలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ ఆదేశాలు జారీచేసారు. ఫార్మాసిటీలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన ప్రత్యేక భద్రతా ప్రమాణాల అమలును ఈ బృందాలు పర్యవేక్షించి నివేదికను అందజేస్తారని తెలిపారు. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల నియమ నిబంధనల మేరకు పరిశ్రమల నిర్వహణ సజావుగా సాగుతున్నది,లేనిది పరిశీలించేందుకు ఫ్యాక్టరీలు శాఖ, కాలుష్య నియంత్రణమండలి, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులు ఈ బృందాలలో సభ్యులుగా ఉంటారు. సదరు బృందాలు ఫ్యాక్టరీల జాయింటు ఛీఫ్ ఇనస్పెక్టరు వారి ఆధ్వర్యంలో కర్మాగారాలలో తనిఖీలు నిర్వహించి పదిరోజులు లోగాజిల్లాకలెక్టరుకు నివేదిక సమర్పించాల్సిఉంటుంది. జాయింటు ఛీఫ్ ఇనస్పెక్టరు సమన్వయకర్తగా ఉండి ప్రత్యేక భద్రతా డ్రైవ్, బృందాల కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తారు.

ఈ బృందాలలో (1) జె.శివశంకర్ రెడ్డి, ఫ్యాక్టరీల ఉప ముఖ్య ఇనస్పెక్టర్ (విశాఖపట్నం), కాలుష్య నియంత్రణ బోర్డు ఎ.ఇ.ఇ. ఎ.పి.ఎస్.ఆర్.సి. మూర్తి, అనకాపల్లి ఎస్.ఎఫ్.ఒ. ఆర్. వెంకటరమణ ఒక బృందం గా,

(2) కె.పరమేశ్వరరావు, ఫ్యాక్టరీల ఉప ముఖ్య ఇనస్పెక్టర్(నెల్లూరు), కాలుష్య నియంత్రణ బోర్డు ఎ.ఇ.ఇ. జి.రాఘవరెడ్డి, సబ్బవరం ఎస్.ఎఫ్.ఒ. ఎస్.దిలీప్ కుమార్

(3) జి.వి.వి.ఎస్. నారాయణ, ఫ్యాక్టరీల ఉప ముఖ్య ఇనస్పెక్టర్(శ్రీకాకుళం), కాలుష్య నియంత్రణ బోర్డు ఎ.ఇ.ఇ. కె.వెంకటేశ్వరరావు, పెదగంట్యాడ ఎస్.ఎఫ్.ఒ. వై. అశోక్ కుమార్

(4) సిహెచ్. సైలేంద్రకుమార్, ఫ్యాక్టరీల ఉప ముఖ్య ఇనస్పెక్టర్(విజయనగరం), కాలుష్య నియంత్రణ బోర్డు ఎ.ఇ.ఇ. పి.శ్రీనివాసరావు, చిట్టివలస ఎస్.ఎఫ్.ఒ. షేక్ మదీనాలను సభ్యులుగా నియమించారు.

## తిరుమలలో దర్శనాలు నిలపబోం

తిరుమల: కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో శ్రీవారి దర్శనాలు నిలిపివేయాలని, దీనికి తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో అడ్డుపడుతున్నారంటూ తితిదే గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు ట్వీట్ చేశారు. తితిదేలో

తరువాయి 2లో..

## ఏపీలో 38 వేలు దాటిన కరోనా పాజిటివ్ కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ ఉధ్ధృతి కొనసాగుతోంది. ఇవాళ తాజాగా 2,593 పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఏపీ ప్రభుత్వం బులిటెన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంక్య 38,044కి చేరింది.కరోనా కారణంగా ఇవాళ ఒక్కరోజే 40 మంది ప్రాణాలు కోల్పోగా.. మొత్తం మృతుల సంఖ్య 492కి చేరింది. ఇవాళ తూర్పు గోదావరిలో 8 మంది, ప్రకాశంలో 8, చిత్తూరులో 5, కడపలో 4, అనంతపురం, గుంటూరు, నెల్లూరు, విశాఖ

తరువాయి 2లో..

## ఆహార శుద్ధి పరిశ్రమలకు పెద్దపీట

వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు

విజయవాడ: ఆహార శుద్ధి పరిశ్రమ అభివృద్ధి సంబంధిత అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు సమీక్ష నిర్వహించారు. గురువారం సచివాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి పూనం మాలకొండయ్య, ఫుడ్ ప్రాసెస్సింగ్ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, కేపీఎంజీ కన్సల్టెంట్స్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆహార శుద్ధి పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం

తరువాయి 2లో..




# పీజీ పరీక్షలు రద్దు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తెడ్డు రామదాసు

భీమునిపట్నం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ లో జరుప దల , పీజీ పరీక్షలు రద్దు చేయాలని భీమిలి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తెడ్డు రామదాసు డిమాండ్ చేసారు . రాష్ట్రంలో టెన్త్ ,ఇంటర్ విద్య పై నిర్ణయం అభినందించ తగ్గ దయినా, ప్రస్తుత మేధావుల ఆలోచన ప్రకారం ఆగస్టు లో కరోనా బాధితులు పెరిగే అవకాశం ఉందని చేప్పటం వల్ల విద్యార్థులు ఆరోగ్యం కాపాడుకోవాల్సిన బాద్యత తల్లిదండ్రులు తో పాటు ప్రభుత్వాలు మంచి నిర్ణయం తీసుకోవాలి.

ఇప్పటికే దేశంలో తొమ్మిది లక్షలకు పైగా కరోనా కేసులు నమోదు అయి పాతిక వేలు లోపు మరణలు సంబవించడ మే సవాల్ గా మారిన పరిస్థితు ల్లో కేంద్ర ఉన్నత విద్యా మండలి, కేంద్ర మానవ వనరులు శాఖా మంత్రి మండలి సమీక్షలు జరిపి సెప్టెంబరు లో జరుగబోవు కామన్ ఎక్సామ్ టెస్టులు వాయిదా వేసి యూ జి ,పి జి పరీక్షలు రద్దు చేసి విద్యార్థుల ఆరోగ్య బాధ్యతను కాపాడాల్సిన బాద్యత ప్రభుత్వము పై ఉందని అన్నారు.

## గంటస్థంభం వద్ద మార్కెట్ ను సందర్శించిన జోనల్ కమిషనర్

### సి.హెచ్.గోవిందరావు



భీమునిపట్నం : భీమిలి గంటస్తంభం వద్ద మార్కెట్ ను గురువారం భీమిలి జోనల్ కమిషనర్ సందర్శించారు వ్యాపారస్తులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భీమిలిలో కరోనా ఉన్న దృష్ట్యా మార్కెట్లో ఉన్న వ్యాపారులు తమ అమ్మకాలను శుక్రవారం నుండి బీచ్ వద్ద గల పైలాన్ స్థూపంవద్ద నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆలా చేయని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొందరు కాయగూరలు పండ్ల వ్యాపారాలు కమిషనర్ తో ఘర్షణ పడ్డారు అయినా కమిషనర్ తమ సూచనలను తప్పక అమలు చేసి కరోనా నివారణకు సహకరించాలని కోరారు.

అనంతరం శానిటరి ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు తో కలసి పలు షాపులలో తనిఖీలు నిర్వహించి నిషేదిత డిస్పోసల్ గ్లాసులు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించి ఆయా వస్తువులను స్వాధీనమ్ చేసుకొన్నారు.

కమిషనర్ తో సందర్శించి నవారిలో టి పి ఓ శ్రీలక్ష్మి శానిటరీ ఇన్స్పెక్టర్ బి మహాలక్ష్మి నాయుడు జోనల్ కార్యాలయం శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ లో గల పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను పరిధిలో బక్కన్నపాలెం 11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఇతర మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్ ఎచ్ కాలనీ, అశోక్ నగర్, ఎస్సి ఎస్టి లే అవుట్, ముస్లిం కాలనీ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నివాస గృహం దురాక్రమణ

- లబోదిబోమంటున్న బాధితులు
-ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు
-సచివాలయం ఎదుట బైఠాయింపు





చీడికాడ / దేవరాపల్లి : తమ తల్లి కష్టార్జితంతో నిర్మించిన ఇంటిలో నివసిస్తుండగాఆఇంటిని అక్రమంగా సవతి సోదరునికి రిజిస్ట్రేషన్ చేసిన వైనంపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని బాధితులు గురువారం ఉదయం గ్రామ సచివాలయం ఎదుట బైఠాయించారు.ఈ సంఘటనకు సంబంధించి బాధితులు లిఖితపూర్వకంగా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని జై తవరం గ్రామానికి చెందిన ప్రగడా రాజమ్మ కుమార్తె శీరంశెట్టి భువనేశ్వరి, ఆమె భర్త ప్రకాష్, ఆమె సోదరుడు జగదీష్ లు బుధవారం ఉదయం ఆగ్రామ సచివాలయం ఎదుటన్యాయం కోసం సుమారు 4 గంటలు బైఠాయించారు వివరాల్లోకి వెళితే ప్రగడ రాజమ్మ ఆమె భర్త ప్రగాడావెంకటరమణ కలసిఅదే గ్రామానికి చెందిన రెడ్డి భాపు నాయుడు వద్ద గ్రామంలోని 347/5బి సర్వేనెంబర్ లో చెరొక 20 సెంట్ల చొప్పున 40 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి ఇళు ్ల నిర్మించుకున్నారు. కొన్నాళ్లకు వెంకటరమణ మరో వివాహం చేసుకోగా ఆమెకు ఒక కుమారుడు జన్మించాడన్నారు. అయితే రాజమ్మ కుమార్తెకు వివాహం జరిగిన అనంతరం పసుపు కుంకుమ కింద రాజమ్మ కట్టిన ఇంటిని రాసి ఇచ్చారు. అప్పటినుండి రాజమ్మ కుమార్తె భువనేశ్వరి ఇంటిపన్ను కడుతూ తన తమ్ముని తో పాటు కలిసి నివసిస్తున్నారు. రాజమ్మ మృతి చెందిన అనంతరం వెంకటరమణ రాజుమ్మకు జన్మించిన కుమార్తె, భువనేశ్వరి, కుమారుడు జగదీష్ లకు ఇబ్బందులు పెట్టడమే కాకుండా ఇంటిని ఖాళీ చేసి వెళ్లాలని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని బాధితులు తెలిపారు. అయితే వెంకట రమణ కొనుగోలు చేసిన 20 సెంట్ల స్థలాన్ని అతని సోదరుడు ప్రగడ నాగేశ్వరరావు, సోదరి మాకి రెడ్డి ఈశ్వరమ్మ కు చెరిసగం వ్రాసి ఇచ్చాడని, ప్రస్తుతం తనకు ఇంటిస్థలం లేనప్పటికీ తాము ఉంటున్న ఇంటిని తమ పినతల్లి కుమారుడైన సతీష్ రిజిస్ట్రేషన్ చేసి అప్పగించాడన్నారు.తాము కూలిపనులకు వెళ్ళిన సమయంలో రెవెన్యూ వీఆర్వో, పంచాయతీ సిబ్బందిని రప్పించి కొలతలు వేయించి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. తాము ఉంటున్న ఇంటి సరిహద్దు లతోనే తన పినతల్లి కుమారుడికి రిజిస్ట్రేషన్ చేయించారని దీనిపై రెవెన్యూ అధికారులకు,పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసిన స్పందించలేదన్నారు. దీంతో కార్యాలయం ఎదుటబైఠాయించి నిరసన తెలిపామని, ఈ సమస్యపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేకూర్చే కుంటే ఆత్మహత్య శరణ్యమని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు.

కాగా ఈ సమస్యపై వీఆర్వో గౌరీ శంకర్ ను వివరణ కోరగా వాస్తవంగా రాజమ్మ, వెంకటరమణలు కలసి కొనుగోలు చేసు కున్నారని, ఎవరి వాటా వారిదేనని రికార్డులను సైతం ఎవరి వాటా వారికే ఉందన్నారు. ఇంటి పన్ను సైతం భువనేశ్వరి కడుతుందని, అయితే భూములుకలసి కొనుగోలు చేసినప్పటికీ ఎవరి వాటా పై వారే పాసు పుస్తకాలు పొంది ఉన్నారని, అయితే రాజమ్మ మృతి చెందడంతో చెందడంతో ఆ భూమి ఆమెకు జన్మించిన పిల్లలకు చెందాలంటే తండ్రి సంతకం చేయాల్సి ఉందని, కానీ వెంకటరమణ సంతకం చేయక పోవడంతో వీరికి పాసుపుస్తకాలు మంజూరు చేయలేకపో తున్నామన్నారు.

## విద్యాసంస్థలు ఇకెవైసిలో

# నమోదు కావాలి

శ్రీకాకుళం : విద్యాసంస్థలు తమ లాగిన్ (డైస్ కోడ్) ద్వారా ఈ నెల 20వ తేదీ లోపు ఇ - కెవైసిలో నమోదు చేసుకోవాలని శ్రీకాకుళం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎమ్.అన్నపూర్ణమ్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుత విద్యా సంవత్సరానికి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్షిప్ లకు సంబంధించి అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థలకు అందించుటకు విద్యా సంస్థలు ఇకెవైసిలో నమోదు కావాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల, కళాశాల యాజమాన్యాలు, ప్రభుత్వ విద్యా సంస్థలు, మైనారిటీ విద్యార్థులు (ముస్లింలు, క్రిస్టియన్లు, భౌద్దులు,సిక్కులు, పాఠశీకులు)కు భారత ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలు పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు విధిగా ఇ కెవైసిలో నమోదు కావాలని అన్నారు. దీనిని నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ https://scholarships.gov.in వెబ్ సైట్ లో సంస్థ లాగ్ ఇన్ లో ఇ కెవైసి నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ఫారంను విజయనగరం జిల్లా కలక్టరేట్ కాంప్లెక్స్ లోని జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వివరాలకు 8247554334 3555833272, 9490498948 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఆమె సూచించారు. 2019-20 విద్యా సంవత్సరంలో ఇ కెవైసిలో నమోదు కాని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా ఈ నెల 20వ తేదీ లోపు నమోదు చేసుకోవచ్చని ఆమె చెప్పారు.

## హెచ్‌సిఎం విధానంలో పింఛను చెల్లింపులు

### ఖజానా శాఖ ఉప సంచాలకులు జి.నిర్మలమ్మ



శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు, ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్.సి.ఎం ( హ్యూమన్ కాపిటల్ మేనేజ్ మెంట్ ) విధానంలోనే చెల్లింపులు చేయడం జరుగుతుందని ఖజానా శాఖ ఉప సంచాలకులు జి.నిర్మలమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనుదారులకు సత్వర సేవలు అందించేందుకు ప్రభుత్వం హెచ్.సి.ఎం విధానాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. శ్రీకాకుళం ఉప ఖజానా కార్యాలయం మినహా జిల్లాలోని అన్ని ఉప ఖజానా కార్యాలయాలు ఈ విధానంలోనే పింఛను చెల్లింపులు చేయడం జరుగు తుందని ఆమె స్పష్టం చేసారు. కావున ప్రస్తుతం పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పింఛను పత్రాలు వచ్చిన ఎడల సంబంధిత ఉప ఖజానా అధికారిని సంప్రదించాలని ఆమె ప్రకటనలో కోరారు. జిల్లా ఖజానా కార్యాలయంనకు పి.పి.ఓ ( పెన్షన్ పేమెంట్ ఆర్డర్ ) వచ్చిన వెంటనే ఆయా ఉప ఖజానా కార్యాలయాలకు సమాచారం ఇవ్వబడుతుందన్నారు. సంబంధిత ఉప ఖజానా అధికారి పదవీ విరమణ పొందిన ఉద్యోగి యొక్క డ్రాయింగ్ అధికారిని సంప్రదించి వారి సిఎఫ్ఎంఎస్ ఐడి, పదవీ విరమణ తేదీలను జిల్లా ఖజానా కార్యాలయానికి పంపిన తదుపరి మాత్రమే పింఛను పత్రాలను పంపుట జరుగుతుందని ఆమె ఆ ప్రకటనలో వివరించారు. ఇప్పటికే హెచ్.సి.ఎం పరిధిలోకి వచ్చిన డి.డి.ఓలు, ఫేజ్ 2 హెచ్.సి.ఎంలోకి రావలసిన డి.డి.ఓలు సందేహాల కొరకు ఆయా సెక్షన్ యస్.టి.ఓలను ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు. కోవిడ్-19 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఇందుకు డి.డి.ఓలు ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

### గోశాల సిబ్బంది మరియు గోవులను సంరక్షించాలని

## ఈఓ ని కోరిన బీజేపీ నాయకులు

గోవులకు ఏటువంటి లోటు రానివ్వము : ఈఓ



సింహాచలం : సింహాచల దేవస్థానం కృష్ణాపురం గోశాలలో గోవులను సంరక్షణ చేసే కార్మికుల ను విధుల నుంచి తొలగింపు మరియు గోవుల సంరక్షణ విషయమై గురువారం నాడు

భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ విశాఖ అధ్యక్షుడు మేడపాటి రవీందర్ రెడ్డి గారు భారతీయ జనతా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎన్ పి చక్రవర్తి భారతీయ జనతా యువమోర్చా జోనల్ ఇంచార్జ్ 98 వార్డ్ బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి పేరి శ్రావణ్ కుమార్ గారు సింహాచల దేవస్థానం ఈవో భ్రమరాంబిక గారిని కలిసి సింహాచల దేవస్థానం గోశాలలో జరిగిన పరిణామాల విషయం అడగగా ఈ ఓ సానుకూలంగా స్పందించి గోశాలలో పాత టెండర్ అయిపోవడం వల్ల మాత్రమే కార్మికులను ఆపడం జరిగింది కొత్త టెండర్ వచ్చిన తర్వాత క్షణం విషయాలన్నీ సాధ్యమవుతాయని ఆవిడ చెబుతూ ప్రస్తుతం గోవులకు ఇబ్బంది లేకుండా కార్మికులను పెడుతూ గో సంరక్షణ సక్రమంగా జరిగేటట్లు చూస్తున్నామని ఈఓ తెలిపారు.

ఈ కార్యక్రమానికి 98 వార్డ్ కన్వీనర్ పురుషోత్తం రావు గారు. బీజేపీ నాయకులు చైతన్య ప్రభు. బీజే వై ఎమ్ నాయకులు చొప్పా వెంకట్రావు పీతల చిరంజీవి యాదవ్ 94 వార్డ్ బిజెపి సీనియర్ నాయకులు మల్లవరపు రామకృష్ణగారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఆరు జిల్లాల్లో ఆరోగ్యశ్రీ విస్తరణ సేవలు ప్రారంభం

దృష్టిపెట్టారు. ప్రతి రాష్ట్ర సరిహద్దులను తెరిచారు కాబట్టి రాకపోకలు పెరుగుతాయి. ఇంటర్నేషనల్ ఫ్లైట్స్‌కూడా తిరుగుతున్నాయి. కాబట్టి కేసులు పెరుగుతాయి. ఉన్న పరిస్థితుల్లో ప్రజలకు ఎలా అవగాహన కలిగించగలం? వారిలో అవేర్‌నెస్ కలిగించామా? లేదా? అన్నదానిపై దృష్టిపెట్టాలని'' సీఎం వైఎస్ జగన్ సూచించారు.

కోవిడ్ రాగానే ఏం చేయాలన్న దానిపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని, కలెక్టర్ స్పెషల్ డ్రైవ్స్ తీసుకోవాలని సీఎం తెలిపారు. బయటకు వెళ్లినప్పుడు మాస్క్ లాంటి వాటిని పెట్టుకోవడం వల్ల వ్యాప్తి తగ్గుతుంది. సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, భౌతిక దూరం పాటించడం వంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు.

**సీఎం వైఎస్ జగన్ ప్రసంగంలో కీలక అంశాలు..**

- అధికారంలోకి రాగానే రూ. 680 కోట్ల బకాయిలు నెట్ వర్క్ ఆస్పత్రులకు చెల్లించాం
- పేదవాడు గర్వంగా తలెత్తుకుని వైద్యం తీసుకుని చిరునవ్వుతో ఇంటికి రావాలన్న ఉద్దేశంతో చర్యలు తీసుకున్నాం, ఎలాంటి జాప్యం లేకుండా ఆరోగ్యశ్రీ బిల్లులన్నీ గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తున్నాం, 1059 చికిత్సలు గతంలో ఉంటే.. వాటిని 2200 చికిత్సల వరకూ ఆరోగ్యశ్రీని విస్తరిస్తున్నాం, జనవరిలో ప.గో. జిల్లాలో పైలట్‌ప్రాజెక్టుగా శ్రీకారం చుట్టాం ఇవాళ 2200 చికిత్సలకు పెంచి, మరో 6 జిల్లాల్లో వర్తింపు చేస్తున్నాం, 1059 చికిత్సలకు మరో 200 చికిత్సలు పెంచి.. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేశాం.. అధికారంలోకి రాగానే ఇందులో క్యాన్సర్, కాక్లియర్ ఇంప్లాంట్ లాంటి వాటన్నింటినీ తీసుకువచ్చాం, ప.గో.జిల్లాలో మాత్రం 2059కి, తర్వాత 2200 చికిత్సలు పెంచి పైలట్‌ప్రాజెక్టు కింద చేపట్టాం, ఇప్పుడు మరో 6 జిల్లాల్లో 2200 చికిత్సలను ఆరోగ్యశ్రీ కింద తీసుకు వస్తున్నాం, దేశంలో ఎక్కడా లేని విధంగా ఏప్రిల్ 6న కరోనాను ఆరోగ్యశ్రీ కింద తీసుకు వచ్చిన రాష్ట్రం మనదే..., మనం చేసిన తర్వాతే మిగతా రాష్ట్రాలు చేపట్టాయి. నాన్ కోవిడ్ ఆస్పత్రుల్లో కూడా దీన్ని అమలు చేయాలని నిర్ణయాలు తీసుకున్నాం, 1088 సంఖ్యలో 108, 104 అత్యాధునిక సదుపాయాలున్న అంబులెన్స్‌లను మనం ప్రారంభించాం. ప్రతి మండలంలో కూడా సేవలు అందించడానికి ఈ చర్యలు తీసుకున్నాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఉండాలని, వైద్యం ఖర్చులకు ఇబ్బందిపడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. చికిత్స తీసుకున్న తర్వాత కూడా విశ్రాంతి సమయంలోకూడా ఇబ్బందులు పడకూడదని రోజుకు రూ.225లు చొప్పున లేదా నెలకు రూ.5వేల వరకూ మనం డబ్బులు వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద ఇస్తున్నాం. దేవుడి దయంతో, మీ అందరి చల్లని దీవెనలతో మనం గొప్పగా చేయగలుగుతున్నాం. వైద్యం అన్నది సరైన సమయంలో అందకపోతే మనిషి బతకడు.. వైద్యం కోసం ఏ మనిషీ కూడా అప్పులు పాలు కాకూడదు. రూ.5లక్షల ఆదాయం ఉన్న ప్రతి కుటుంబాన్ని కూడా ఇందులోకి వచ్చాం నెలకు రూ.40వేలు సంపాదించే వ్యక్తిని కూడా ఆరోగ్యశ్రీ కింద చేర్చాం. 1.4కోట్లకు పైగా ఆరోగ్యకార్డులను పంపిణీచేస్తున్నాం 4 లక్షల కార్డులు తప్ప.. మిగతావన్నీకూడా పంపిణీ చేశారు.. మిగిలినవి కూడా త్వరలోనే పంపిణీచేస్తున్నారు. ఆరోగ్య డేటా అంతా కూడా స్టోర్ చేసి.. ప్రతి రికార్డుకూడా అందుబాటులోకి తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఆరోగ్య రంగంలోకి పూర్తిగా మార్పులు చేర్పులు చేస్తున్నాం. ఆస్పత్రులన్నీ కూడా నాడు - నేడుతో రూపు రేఖలు మారుస్తున్నాం.

రాష్ట్రంలో ఇప్పుడు 11 టీచింగ్ ఆస్పత్రులు మాత్రమే ఉన్నాయికొత్తగా మరో 16 టీచింగ్ ఆస్పత్రులను కట్టబోతున్నాం . జాతీయ ప్రమాణాల స్థాయిలో ఆస్పత్రులను నిర్మిస్తున్నాం. దాదాపు రూ.16వేల కోట్లు దీనికోసం ఖర్చు చేస్తున్నాం, ప్రతి నెట్ వర్క్ ఆస్పత్రికీ గ్రేడింగ్ ఇచ్చాం. గ్రేడింగ్‌లో పాస్ అయిన ఆస్పత్రినే నెట్ వర్క్ ఆస్పత్రిగా గుర్తింపు నిచ్చాం. ఇవన్నీ ఒకవైపున చేస్తూనే.. దేవుడి దయతో.. మరో ముఖ్యమైన పనిచేయగలుగుతున్నాం ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు తీసుకుంటే... వాటి నాణ్యతమీద సందేహాలు, భయాలు ఉన్న పరిస్థితి అలాంటి భయాన్ని తొలగించాం. డబ్ల్యూహెచ్ఓ, జీఎంపీ ప్రమాణాలున్న మందులను మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్నాం. బయటకూడా దొరకని నాణ్యమైన మందులను అందిస్తున్నాం, 500కుపైగా నాణ్యమైన మందులను ఆస్పత్రులకు అందుబాటులో తీసుకొచ్చాం. ఇవన్నీ జీఎంపీ ప్రమాణాలున్న మందులే ప్రతి గ్రామంలోకూడా ఎవరికైనా బాగోలేకపోతే అదే గ్రామంలోనే , గ్రామ సచివాలయం పక్కనే వైయస్సార్ విలేజ్ క్లినిక్ కూడా తీసుకు వచ్చే ప్రయత్నాలు చేశాం 13వేల విలేజ్ క్లినిక్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చాం. 54 రకాల మందులు.. అక్కడే అందుబాటులోకి వస్తాయి 24 గంటలు ఏఎన్ఎం అందుబాటులో ఉంటారు ఆరోగ్య శ్రీ రిఫరెల్ పాయింట్‌గా కూడా అందుబాటులోకి వస్తుంది. ఈ కార్యక్రమానికి గ్రామాల్లో పనులుకూడా ప్రారంభం అయ్యాయి ఏప్రిల్‌నాటికి పూర్తిచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం ఈ ఏడాదిలో మనసుకు సంతోషం కలిగించే కంటివెలుగు కార్యక్రమం చేపట్టాం

ప్రతి పిల్లాడికీ కూడా కంటి పరీక్షలు చేశాం. 65 లక్షల మంది కంటి పరీక్షలు చేశాం 1.58 లక్షల మందికి కంటి అద్దాలు అవసరమని భావిస్తే... అందులో 1.29 లక్షల మందికి అద్దాలు ఇచ్చాం... కరోనా కారణంగా కాస్త ఆలస్యం అయ్యింది.. ఈనెలాఖరు లోగా మిగిలిన వారికి కంటి అద్దాలు పంపిణీ

కరోనా తగ్గానే అపరేషన్లు కూడా చేస్తాం . ఈ కార్యక్రమాలన్నీ ప్రజలకు ఉపయోగపడాలని కలెక్టర్లు దీనిపై ధ్యాసపెట్టి... ఆరోగ్యశ్రీ సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతున్నాం బాధ్యులైన జేసీలు కూడా ధ్యాసపెట్టాలని కోరుతున్నాం.

## రాష్ట్రపతిని కలిసిన తెదేపా ఎంపీల బృందం

భవన్ వద్ద కనక మేడల రవీంద్ర కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ''ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అన్ని అంశాలు రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాం. రాజ్యాంగ సంస్థల విధ్వంసం, ప్రాథమిక హక్కులు హరించివేయటం. శాంతి భద్రతల పేరుతో ప్రత్యర్థులపై కేసులు పెట్టడం. తెదేపా నేతలను కేసుల్లో ఇరికించి ఇబ్బంది పెట్టడం. సోషల్ మీడియా పేరుతో ప్రజల గొంతు నొక్కేయడం. మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చి అమరావతిని చంపేయడం. ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవినీతిపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేశాం''. ఇప్పటికే కొన్ని విషయాలు రాష్ట్రపతి దృష్టిలో ఉన్నాయి, వీటిని కూడా పరిశీలిస్తామని చెప్పారని కనకమేడల వివరించారు.

## తిరుమలలో దర్శనాలు నిలపబోం

పని చేస్తున్న 50 మంది అర్చకుల్లో 15 మందికి కరోనా సోకిందని, మరో 25 మంది ఫలితాలు రావాల్సి ఉందని వ్యాఖ్యానించారు. వైరస్ ఇంకా వ్యాపించే ప్రమాదమున్నప్పటికీ దర్శనాలు నిలిపివేయడం లేదని, ఇలాగే కొనసాగితే మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయని రమణదీక్షితులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తితిదే ఛైర్మన్ సుబ్బారెడ్డి విభేదించారు. ఇప్పట్లో దర్శనాలు నిలిపే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. రమణ దీక్షితులు చెప్పాల్సింది ఏమైనా ఉంటే బోర్డుకు చెప్పాలే తప్ప.. ఇలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అన్నమయ్య భవన్‌లో ఆర్చకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. తితిదే ఉద్యోగులకు 40 మందికి కరోనా నిర్ధారణ అయినట్లు వెల్లడించారు. కరోనా బారిన పడిన వారిలో 14 మంది అర్చకులు ఉన్నారని అయన అన్నారు. మరోవైపు తితిదే ఆస్తుల అమ్మకాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. ఆస్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు తితిదే తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అనంతరం విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఆహార శుద్ధి పరిశ్రమలకు పెద్దపీట

పెద్దపీట వేయనుందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ఉపాధితో పాటు గ్రామీణ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలు చేశారని చెప్పారు. ఉపాధి అవకాశాలు పెంచుతూ, ఆహార ఉత్పత్తులకు అదనపు విలువలు చేకూర్చేలా నూతన విధానాన్ని రూపొందించాలని అధికారులను కోరారు. ఆహార శుద్ధి పరిశ్రమల అభివృద్ధి, విధాన రూపకల్పన, అమలు, ప్రోత్సాహకాలపై ప్రభుత్వ కార్యాచరణను మంత్రి అధికారులకు వివరించారు. ఆహారశుద్ధి అభివృద్ధికి క్లస్టర్ విధానం ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అభిప్రాయమని మంత్రి అధికారులకు తెలిపారు. ఫుడ్ ప్రాసెస్సింగ్ పాలసీ తయారీలో నాబార్డు వారి విధానాలు, ప్రోత్సాహకాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆహారశుద్ధి పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి సమగ్ర చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి జిల్లాకు ఒక ఆహారశుద్ధి ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం వుందన్నారు. అందుకు తగిన సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

## ఏపీలో 38 వేలు దాటిన కరోనా పాజిటివ్ కేసులు

జిల్లాల్లో ముగ్గురు చొప్పున ప్రాణాలు కోల్పోగా.. కర్నూలు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు.

రాష్ట్ర వ్యాప్తంగా 18,159 మంది వివిధ ఆస్పత్రులు, క్వారంటైన్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్నారు. మరో 19,393 మంది కరోనా నుంచి కోలుకొని డిశ్చార్జి అయ్యారు. గత 24 గంటల వ్యవధిలో 22,304 నమూనాలను పరీక్షించిట్లు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 12.40 లక్షల మందికి కరోనా పరీక్షలు నిర్వహించినట్లు చెప్పింది.

## గోశాలలో కోడెదూడలు మాయమవడం అవాస్తవం: గోశాల అధికారులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం పాత గోశాల నందు ఉన్న 51 కోడె దూడలు మాయమవుతున్నవని వస్తున్న వార్తలు వాస్తవము కాదు శ్రీ స్వామి వారికి భక్తులు తొలిపావంచా వద్ద విడిచి పెట్టిన కోడె దూడలను ప్రభుత్వ నిబంధనలకు లోబడి హిందూ మతానికి చెందిన రైతులకు వారి యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలు. ఎంఆర్ఓవి ఆర్ఓ వారి సర్టిఫికేటును సమర్పిం చిన పిమ్మట రైతులకు ఉచితంగా ఇచ్చుట జరిగిందని తదుపరి వాటి పర్యవేక్షణ కూడా దేవస్థానం అధికారులచే నిర్వహించబడున ని. కె. ఎస్. ఎన్. మూర్తి అసిస్టెంట్ ఇంజనీర్, గోశాల తెలిపారు.

## వైద్య ఖర్చు వెయ్యి దాటితే ఆరోగ్య శ్రీ

శ్రీకాకుళం : వైద్యం ఖర్చు వేయి రూపాయలు దాటితే ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయం నుండి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వై,యస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ఆరు జిల్లాలకు వర్తించే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.

## విశాఖ సాల్వెంట్స్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ మాధవ్



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ వద్దగల పార్మాసిటీలోని రాంఖీగ్రూపునకు చెందిన విశాఖ సాల్వెంట్ పరిశ్రమలోనిఇటీవలే జరిగిన ప్రమాధం అందరికీతెలిసిందే,,ఈ ప్రమాదం గురించి తెలుసుకుని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ , జనసేన పార్టీ మూడు జిల్లాల ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్ ప్రమాద స్థలంలో పర్యటించారు. తరచూ ఈ ఫార్మాసిటీ పరిశ్రమలలో ప్రమాదాలు జరుగుతున్నాయని అయినప్పటికీ పరిశ్రమల యాజమాన్యం కార్మికుల భద్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్యం వహిస్తున్నాయి అని అన్నారు. ప్రభుత్వం ఈ పరిశ్రమలలో భద్రతా పరమైన చర్యలకు సంభందించిన తనిఖీలు చేయడంలో నిర్లక్యం వహిస్తుంది అని, అలాగే ప్రమాదానికి బాధ్యులైన కంపెనీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని తెలిపారు. నష్టపోయిన కార్మికులకు నష్ట పరిహారం చెల్లించాలని చనిపోయిన కార్మికు లకీ కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఈ పరిశ్రమల చుట్టుపక్కల వున్న గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునఃరావాసం కలిపించాలని బిజెపి పార్టీ మరియు జనసేన పార్టీ నతరుపున డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజేపి పెందుర్తి కోకన్వీనర్ బొద్దపు రమణ, జనసేనా పార్టీ సీనియర్ నాయకులు మోటూరు సన్యాసి నాయుడు, 79వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కింతాడ ఈశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు మడక త్రినాధ్, సేనాపతి శ్రీను చుక్కా నాగు మరియు బిజెపి నాయకులు 78 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఇంద్రసేనా రెడ్డి,సత్తి బాబు గారు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## ఎన్డీఐలో ముగిసిన స్వచ్ఛతా పక్షోత్సవాలు



విశాఖపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే నడుపబడుతున్న ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నాడు జరిపారు. కరోనా కారణంగా విద్యార్థులకు శెలవులు ప్రకటించిన నేపథ్యంలో, సంస్థలో విధులలో వున్న అధికారులు, సెక్యూరిటీ, కాంట్రాక్టు సిబ్బంది నుద్దేశించి చీఫ్ మేనేజరు మహేష్ మాట్లాడారు. కరోనా ప్రపంచాన్ని వణికిస్తున్న తరుణంలో పరిసరాలను స్వచ్ఛంగా వుంచుకోవలసిన బాధ్యత మరింత పెరిగిందని, ప్రభుత్వం నిర్దేశిస్తున్న మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు శత శాతం అనుసరించాలని, ఒక్కరి నిర్లక్ష్యం వందలాది మందికి ముప్పు తెస్తుందని ఆయన తెలిపారు. గత పక్షంలో ఆన్ లైన్ ప్రతిజ్ఞలు చేయడం, తమ తమ ఇండ్లవద్ద వున్న విద్యార్థులకు జూం యాప్ ద్వారా వివిధ పోటీలు, కార్యక్రమాలు నిర్వహించడం, సంస్థ కార్యాలయాల లోపల, బయట శానిటైజేషన్ చేయడం లాంటివి చేసి తమవంతు అవగాహన కలిగించినట్లు మేనేజరు కిరణ్ కుమార్ వివరించారు.

హాజరైన వారందరికీ మాస్కు, గ్లోవులు, శానిటైజరులు తో కూడిన కిట్లను అందజేశారు. పాల్గొన్న 20 మంది ఈ బృహత్తర కార్యక్రమాన్ని మనసారా ముందుకు తీసుకు వెళ్తామని మరొకసారి స్వచ్ఛతా ప్రతిజ్ఞచేసారు. కార్యక్రమంలో తీసిన కొన్ని చిత్రాలను జతపరచుచున్నాము.

## యువకుడిపై అత్యాచారం కేసు నమోదు

భీమునిపట్నం : పెళ్ళి చేసుకుంటానని మైనర్ బాలికను మోసగించిన యువకుడు పై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు భీమిలి సి ఐ జి శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఇచ్చిన వివరాల ప్రకారం స్థానిక ఎగువపేటకు చెందిన కర్రి వెంకటేశ్, తోట వీదికి చెందిన మైనర్ బాలిక గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో కలిసి తిరిగారు. కాగా బాలిక పెళ్ళి చేసుకోమని అడగంతో ముఖం చాటేస్తున్నాడ ని బాధితు రాలు దిశ పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేయడంతో స్పందించిన ఏసిపి డా.ప్రేమ్ కోయిల్ భీమిలి పోలీసు స్టేషన్ కు వచ్చి నిందితుడు ను సి.ఐ ద్వారా విచారించి అనంతరం నిందితుడును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రజల ఆరోగ్య భద్రత కోసం
## అహర్నిశలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోంది
### మత్స్యకార నాయకుడు వాసుపల్లి జానకిరామ్



భీమునిపట్నం : రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం అనేక జాగ్రత్తలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర మత్స్యకార నాయకుడు వాసుపల్లి జానకిరామ్ మీడియా సమావేశంలో తెలిపారు. పేదల ఆసుపత్రి ఖర్చులు వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ ని వర్తింప చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు ప్రారంభించారని అన్నారు మొదటగా పశ్చిమగోదావరి జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమం మరొక ఆరు జిల్లాలకు విస్తరించేవిధంగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ క్రింద రెండు వేల రెండు వందల ఆపరేషన్లు చేసుకునే అవకాశం ఉందని కావున పశ్చిమగోదావరి, కడప, కర్నూలు, విశాఖ పట్నం, విజయనగరం, ప్రకాశం, గుంటూరు జిల్లాల ప్రజలు ఆరోగ్యశ్రీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో చెన్నై బెంగుళూరు, హైదరాబాద్ లాంటి మెట్రో నగరాల్లో సైతం ఆంధ్రా ప్రజలు వైద్యం చేసుకునే విధంగా ఆరోగ్యశ్రీని ఇతర రాష్ట్రాల్లో 716 ఆస్పత్రిలో వైద్యం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీని వర్తింప చేసిందని జానకిరామ్ తెలిపారు.కరోనా వచ్చిన వారికి ఇతర రాష్ట్రాల్లో వైద్యం కోసం లక్షలు లక్షలు ఖర్చు అవుతుంటే, కరోనా చికిత్స ను సైతం ని ఆరోగ్యశ్రీ లో చేర్చిన మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, కరోనా ను సమర్ధవంతంగా ఎదుర్కొని రాష్ట్రం నుంచి పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు అవసరాల కోసం పది హేడు వేల మంది డాక్టర్లను పన్నెండు వేల మంది నర్సులను కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ తీసుకునే విధంగా బృహత్తర కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నారని జానకిరామ్ తెలిపారు.

భారతదేశంలో అత్యధికంగా కోవిడ్ 19 టెస్టు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ముందంజ లో ఉందని రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, కంటోన్మెంట్ ప్రాంతాల్లో ప్రత్యేక బస్సుల ద్వారా కరోనా టెస్ట్ చేయడానికి చర్యలు ప్రారంభించారని, కరోనా పాజిటివ్ వచ్చినవారికి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ ప్రజల ఆరోగ్య భద్రత కోసం అహర్నిశలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని జానకిరామ్ తెలియజేశారు.

# కరోనా మరణాలు నివారణే అధికారుల లక్ష్యం
### జాయింట్ కలెక్టర్ పి.అరుణ్‌బాబు



పాడేరు : మన్యంలో కరోనా మరణాలు సంభవించకుండా అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు అన్నారు. కరోనా మరణాలు నివారణే లక్ష్యంగా సేవలు అందించాలన్నారు. గురువారం మధ్యాహ్నం ఐటిడి ఏ కార్యాలయంలో 11 మండలాల తాహశీల్దారులు, ఎం.పి.డి. ఓ లు వైద్యాధికారులతో కరోనా నివారణకు పోజిటివ్ కేసులకు అందించాల్సిన సేవలు, కంటైన్మెంట్ జోన్ ఏర్పాటు, కోవిడ్ కేర్ సెంటర్, శానిటేషన్ నిర్వహించ వలసిన విధానలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోజిటివ్ కేసు గుర్తింపు, ప్రైమరీ కాంటాక్ట్స్, సెకండరీ కాంటాక్ట్స్ ను ఏలా గురించాలో విపులంగా వివరించారు. హైరిస్క్ కేసులను ఐసోలేషన్ ఆసుపత్రికి తరలించాలని చెప్పారు. ప్రైమరీ, సెకండరీ కాంటాక్టుల పోజిటివ్ వస్తే కోవిడ్ కేంద్రానికి తరలించాలని చెప్పారు. నెగిటివ్ వస్తే హెూమ్ క్వారంటైన్లో ఉంచాలని చెప్పారు. వారిని ఎ ఎన్ ఎంలు, ఆశకార్య కర్తలు పర్యవేక్షించాలని అన్నారు. పోజిటివ్ వచ్చి కోవిడ్ లక్షణాలు లేకపోతే కోవిడ్ కేర్ సెంటర్‌కు తరలించాలని పేర్కొన్నారు.

కోవిడ్ రోగులను తరలించడానికి తప్పని సరిగా అంబులెన్సును మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసారు. క్వారంటైన్ కేంద్రాలకు తాహశీల్దార్లను నోడల్ అధికారులగా నియమించడం జరిగిందన్నారు. కోవిడ్ కేర్ సెంటర్ లో ఉన్న కేసులకు ప్రత్యేకమైన మెనూ అందించాలన్నారు.

కోవిడ్ కేర్ సెంటర్ నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని చెప్పారు. శానిటేషన్, రక్షిత మంచినీటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. నిరంతరం డాక్టర్ల పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. పోజిటివ్ వచ్చిన వ్యక్తి గృహ పరిసరాల్లో పోలీస్ అధికారుల సూచనలు, సలహాలతో కంటైన్మెంట్ జోన్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

కంటైన్ మెంట్ జోన్ లో సోడియం హైపో క్లోరైడ్ పిచికారీ

ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి డా. వేంకటేశ్వర్ సలిజాముల మాట్లాడుతూ కంటైన్మెంట్ జోన్లో బ్లీచింగ్ మాత్రమే జల్లడం కాకుండా సోడియం హైపోక్లోరైడ్ ద్రావణ పిచికారీ చేయాలన్నారు. ఎం.పి.డి. ఓలు, తాహశీల్దారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. పోజిటివ్ కేసులు,ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్స్ వివరాలు తప్పని సరిగా పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఓలు, ఎ ఎన్ ఎంలు, ఆశాలకు నిర్దేశించిన విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

ఈ సమావేశంలో డి ఎస్ పి డా.రాజ్ కమల్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కృష్ణారావు 11 మండలాల తాహశీల్దారులు, ఎంపి డి ఓలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మనమందరం భాగస్వామ్యం కావాలి





**మొదటి పేజీ తరువాయి**

సమస్యలు రాకుండా పెరిగిపోతున్న కాలుష్యంను అరికట్టే భాగంలో రాష్ట్ర వ్యాప్తంగా సేంద్రీయ పద్ధతి ద్వారా మొక్కలు నాటడం, అలాగే సేంద్రీయంగా తయారు చేసిన విత్తన గోళిలను ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమల పై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ పచ్చదనానికి ప్రాధాన్యత నిస్తున్నట్టు తెలిపారు. విశాఖను పర్యాటక రంగంలో ముందు ఉండేటట్టు కృషి చేస్తున్నట్టు తెలిపారు. విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ స్వచ్ఛ విశాఖ... గ్రీన్ విశాఖగా తీర్చుదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతి ద్వారా అతి తక్కువ సమయంలో మొక్కలు ఎదుగుదలతో పాటు ఆక్సిజన్ గాలిలో ఎక్కువ శాతం విడుదల చేస్తాయని అన్నారు. రాబోయే కొద్దికాలంలోనే విశాఖ పచ్చదనంతో కళకళ లాడుతుందని అన్నారు. కాలుష్యానికి భాద్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. దామా మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యం వలన భవిష్యత్ లో మానవ మనుగడ కష్టమవ్వకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటాలనీ ఆదేశాలలో భాగంగా కూర్మన్నపాలెం డాక్ యార్డ్ కాలనీలో జివిఎంసి సారథ్యంలో సేంద్రీయంగా అభివృద్ధి చేసిన మొక్కలను రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి పర్యటకశాఖ మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్ విశాఖ ఎంపి సత్యనారాయణ చేతులమీదుగా నాటే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కారోన సమయంలో సొంత నిధులతో ప్రజలకు మంచి సేవలను అందించారని విజయసాయిరెడ్డి, మంత్రి ముత్తంశెట్టి, ఎంపి సత్యన్నారాయణ,జీవీఎంసీ కమిషనర్ సృజనలతో పాటు ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి,పలువురు వైకాపా నేతలు, స్థానికులు

86వ వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి దామా సుబ్బారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, జోనల్ కమీషనర్ శ్రీధర్, వైకాపా నేతలు తిప్పల వంశీరెడ్డి,మంత్రి రాజశేఖర్, వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, రాజ్ కుమార్ ఆచార్య, మాటూరి శ్రీనివాస్ రావు, చెగొండి శ్రీనివాస్ , ముద్దపు మురళి , బండారు రాము నాయుడు, నిర్మలమ్మ , బలిరెడ్డి పెంటారావు, మండవ మోహన్ , బార్ సాయి, జీవన్ , భూపతి రాజు శ్రీనివాస్ రాజు, పట్నాయిక్ , నెల్లూరు శ్రీను, మెస్త్రీ ప్రసాద్ , గుండాసు రాజు, నజీర్ , విజయ్ , హరీష్ వర్మ, చిట్టి దేముడు, రామచంద్రరాజు, ఆడారి అనీల్, బుల్లేట్ ఆనంద్ , తదితరులు పాల్గున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉపకారవేతనాలు
### ఆగస్టు నెలాఖరులోగా దరఖాస్తులు అందచేయండి



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన జర్నలిస్టులు (విజెఎఫ్) పిల్లలకు ఉపకార వేతనాల పంపిణీ చేయనన్నట్టు ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు ఎస్ దుర్గారావులు తెలిపారు. గురువారం డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఇందుకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ కరోనాను దృష్టిలో వుంచుకొని సెప్టెంబర్ మాసంలో జర్నలిస్టులకు మీడియా అవార్డులు ప్రధానం చేయనున్నట్టు వివరించారు. అయితే ఉపకారవేతనాలకు ఆగస్టు నెలాఖరులోగా డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందన్నారు. త్వరలో జర్నలిస్టులకు సంబంధించిన ఆధార్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నార. గతంలో ఆధార్ ప్రక్రియ పూర్తి చేసుకున్నప్పటికి వాటికి సంబంధించిన సవరణలు, కొత్తగా ఆధార్ నమోదు చేసుకోవడానికి ఈ మేళా ఉపకరిస్తుందన్నారు. ఇందుకు సంధించిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కరోనా ను దృష్టిలో వుంచుకొని ఆయా కార్యక్రమాల తేదీలను ఖరారు చేస్తామన్నారు. ఈ సమావేశంలో విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్ నాగరాజ్ పట్నాయక్, టి నానాజీ, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ , కోశాధికారి పిఎన్ మూర్తి, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు, ఎమ్మెస్సార్ ప్రసాద్, వరలక్ష్మి, దివాకర్, దొండ గిరిబాబు, శేఖర్ మంత్రి డేవిడ్, మాధవరావు , గయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### కరోనా కాటకం!

ఒకప్పుడు వానలు వరుపులు లేక కరువు కాటకాలు వచ్చేవి. ఇప్పుడు కరోనా వైరస్ అటువంటి గడ్డుకాలాన్ని తెచ్చిపెట్టింది. కరోనా మూలంగా పారిశ్రామిక, సేవారంగాలు కుప్పకూలడంతో తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నది. సుదీర్ఘ లాక్‌డౌన్ వల్ల ఉత్పత్తి కార్యకలాపాలు నిలిచిపోవడంతోపాటు కొనుగోళ్ళు పడిపోయాయి. నిర్మాణ, ఉత్పత్తి మొదలైన రంగాలు నూటికి నూరు శాతం నష్టపోయాయి. లాక్‌డౌన్ అమలు చేయడం వల్ల వివిధ రంగాలకు కలిగిన మొత్తం నష్టం 70 వేల కోట్ల రూపాయలు! ఇది జీఎస్‌డిపీలో 7.9 శాతం. లాక్‌డౌన్ ఎత్తివేసినా ఇంకా సామాజిక, ఆర్థిక కార్యకలాపాలు యథాస్థాయికి చేరుకోలేదు. కరోనా ఇంకా వెంటాడుతూనే ఉన్నది. తెలంగాణ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న దశలో ఈ అవాంతరం రావడం బాధాకరం.

కరోనా కాలాన్ని తట్టుకొని ఈ మాత్రమైనా తెలంగాణ నిలబడుతున్నదీ, రేపటి రోజు ఆర్థికరంగం మళ్ళీ పుంజుకుంటుందనే అనే ఆశ తొంగిచూస్తున్నదీ అంటే అందుకు కారణం కేసీఆర్ పాలనా దక్షత అనడంలో సందేహం లేదు. నగర ప్రాంతాల్లో పారిశ్రామిక, సేవారంగాలు కుంగిపోయిన దశలో కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని కడగండ్ల పాలు గాకుండా కంటికి రెప్పలా కాపాడారు. లాక్‌డౌన్ కాలంలో స్థానికులు, ఇతర రాష్ట్రం వారనే తేడా లేకుండా అట్టడుగు ప్రజలు కడగండ్ల పాలుకాకుండా ఆదుకున్నారు. అయితే తెలంగాణ సమాజం కరోనా పరిస్థితిని తట్టుకొని నిలబడటానికి ఈ ఆపద్ధర్మ చర్యలే కారణం కాదు. తెలంగాణ ఏర్పడిన నాటినుంచి కేసీఆర్ అమలుపరిచిన అభివృద్ధి విధానాలు, సంక్షేమ పథకాలు తెలంగాణ సమాజానికి జవసత్త్వాలను ఇచ్చాయి. గ్రామాలకు వివిధ పథకాల పేర లక్షలాది రూపాయల నగదు ప్రవహిస్తున్నది. వ్యవసాయ, గ్రామీణ వృత్తుల అభివృద్ధికి పాటుపడుతున్న తీరు కూడా అసాధారణమే. ఈ ఆరేండ్ల పాటు అందించిన ఆర్థిక పుష్టి మూలంగానే కరోనాను తెలంగాణ సవాలు చేయగలుగుతున్నది.

తెలంగాణ సమాజానికి కడగండ్లు కొత్త కాదు, వాటిని అధిగమించి విజయ పతాకాన్ని ఎగురేయడమూ కొత్త కాదు. ఉమ్మడి రాష్ట్రంలో మన సమాజం ఎన్నెన్ని కష్టాలు అనుభవించలేదు. కంటినిండా కునుకు లేక, కడుపు నిండా తిండిలేక, చెట్టుకొకరు, పుట్టకొకరు అన్నట్టు కుటుంబాలు కకావికలమైన చీకటి కాలమది. మన ప్రభుత్వం కాదు. ఇప్పుడు మన రాష్ట్రంలో మనదైన ప్రభుత్వం ఉన్నది. మనకు సంక్షేమం కోసం పాటుపడుతున్నది. మనలో మనకు కలహాలు పెట్టించే వారు, మన ప్రభుత్వం మీద మనకు అపనమ్మకం పెంచేవారూ, మనం జారిపడితే నవ్వేవాళ్ళూ ఎప్పుడూ ఉంటారు. అటువంటి అపశకునపు పక్షులను పట్టించుకోకుండా ప్రభుత్వం, ప్రజలు ఏకతాటిపై నడిస్తే, వంద కరోనాలు వచ్చినా మనలను ఏమీ చేయలేవు. మన అభివృద్ధిని నిరోధించలేవు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా విశాఖకి పరిపాలనా రాజధాని వస్తుంది



విశాఖపట్నం : ఎవరెన్ని కుట్రలు చేసినా విశాఖకి పరిపాలనా రాజధాని వస్తుందివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత, జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి స్పష్టం చేసారు.

- టిడిపి కుట్రలను తిప్పికొట్టేలా... విశాఖకి పరిపాలనా రాజధాని వచ్చేందుకు ప్రజలు అండగా నిలబడాలని ఉత్తరాంధ్ర ప్రజలకు కోరారు.
- విశాఖను పరిపాలనా రాజధానిగా సిఎం వైఎస్ జగన్ ప్రకటించిన తర్వాత చంద్రబాబు కుట్రలు ప్రారంభించరని
- విశాఖ పరిపాలనా రాజధాని కాకూడదని, ప్రతీ విషయంలోనూ చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు.
- విశాఖ అభివృద్ధిలో వైఎస్సార్ గారి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది.
- విశాఖ అభివృద్ధి గతంలో దివంగత వైఎస్సార్ హయాంలోనే జరిగింది.
- విశాఖకి బిఆర్ టి ఎస్ రోడ్ తీసుకొచ్చింది వైఎస్సార్ గారే.
- డాక్టర్ వైఎస్సార్ గారి తర్వాత.. విశాఖపై ప్రేమ చూపిస్తున్న నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారే.
- రాబోయే రోజులలో విశాఖ అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారు.
- భవిష్యత్ లో విశాఖ అభివృద్ధిని చూసి మీరే ఆశ్వర్యపోతారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పప్పల రామ్మోహన్ రావు నియామకం

మాధవధార : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గా పప్పల రామ్మోహనరావు నియమితులయ్యారు. మాధవధార ప్రాంతానికి చెందిన అక్కల రామ్మోహన్ రావు రైల్వే లోకో పైలెట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత 20 ఏళ్లుగా రైల్వే లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల అభ్యున్నతి కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఐ ఎన్ టి యు సి అనుబంధ రైల్వే కార్మిక సంఘం డివిజనల్ కోఆర్డినేటర్ గా పనిచేశారు .అదేవిధంగా రైల్వే మజ్దూర్ యూనియన్ స్థాపించి ప్రస్తుతం డివిజనల్ ఇన్ చార్జ్ గా వ్యవహరిస్తున్నారు. ఈయన సేవలను గుర్తించిన మానవ హక్కుల సంఘం చైర్మన్ జిపి శుక్ల నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పప్పల రామ్మోహన్రావు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి తమకు రాష్ట్ర మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా నియమించిన



వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు రైల్వే నాయకులు, రైల్వే కార్మికుల హర్షం వ్యక్తం చేశారు.

## సమకవి సమయం

### 'స్వర్ణ మందిరం'

సిరపూదుల చిన్నది
భలే, భలే గున్నది రంజుభలేగున్నది
అదినా ఇంటి పేరు అన్నది
స్వర్ణ మంజిరినన్నది
సోకు మీద ఉన్నది
స్వర్ణ మందిరం లాంటి
బ్యాడీ బిల్డింగ్ ఉన్న దానినన్నది
నా కనురెప్పలు ఆర్పనివ్వకుండ ఉన్నది
అయస్కాంతంనన్నది
స్వర్ణమంతా ఉన్నది
నా స్వర్ణ మందిరంలో అన్నది ...॥సిర॥
గజ్జెలు కట్టింది గల, గల లు మ్రోగిస్తున్నది
నర్తకినన్నది - నాట్యమాడుచున్నది
దాహం - దాహం గున్నదంటేను
గుటకలు వేస్తున్నావు
నీ దాహం తీరుస్తానన్నది
జాప్యం చేస్తేను పై అంతస్తుకు ఎక్కుతానన్నను
స్వర్గ సీమ తారలల్లా!
నాలానే తల్క్ - తల్క్‌నుంటరు
పై రుచులకు ఎగబాకరనేల
వాళ్లు అదే పనిలో ఉంటరు
బిజీ - బిజీగ ఉంటరు
కాల్‌షీట్ ఉన్నదా అన్నది ...॥సిర॥
ఆ, కట్టె, ఆ, కట్టు చీరనిండా పువ్వులే;
ఏ పువ్వుని ముద్దెట్టాలో తెలియకున్నది
గగన కుసుమమై మెరియాడుచున్నది
జ్యూవెల్లరీ షాపులల్లా! దీని ముందు
భళాదూర్ అన్నవి
ఆ, చూపుల్లో - కైపులు
ఆ, ఒంపుల్లో - సోంపులు
ఆ, గెంతుల్లో - తకదినలు
తల్చుకుంటే - తనివి తీర్చుకోవాలని ఉన్నది ...॥సిర॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## వరవరరావుకు కరోనా పాజిటివ్

ముంబై : ముంబైలోని తలోజా జైల్లో ఉన్న ప్రజాకవి వరవరరావు కరోనా వైరస్ బారినపడ్డారు. గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు గురువారం నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా భీమా కోరేగావ్ కేసులు ఆరోపణలు ఎదుర్కొంటున్న వరవరరావును ఎన్ఐఏ అరెస్ట్ చేసి తలోజా జైలుకు తరలించిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా విషమించిందంటూ జైలు అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో వరవరరావు ఆరోగ్యం క్షీణించడంతో సోమవారం రాత్రి ముంబైలోని జేజే ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వరవరరావును బెయిల్‌పై విడుదల చేయాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులతో పాటు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు ఆయన విడుదలను కోరుతూ మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సైతం వామపక్ష పార్టీలు లేఖలు రాశాయి. కనీసం ఆయన్ని కలిసేందుకు కుటుంబ సభ్యులను అనుమతించాలని ప్రజాసంఘాల నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధాప్యంలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వరవరరావును కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసుల్లో ఇరికించి, అమానుషంగా జైలులో దీర్ఘ కాలం నిర్బంధించిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పంచాంగం

మాసం : ఆషాడం ; తిథి : ద్వాదశి రా.10.43; రోహిణి రా.7.36; ఉ.వ.11.02ల 12.45; రా.వ.1.29ల 3.10.

శుక్రవారం 17-07-2020

**మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడ టం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజి స్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మీలోని శక్తి సామ ర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు, లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరు ద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యయం చేయవలసి వస్తుంది. **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించ్కండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది. **కుంభం** : చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

## 30 వేల మందు లక్షకు అమ్మకం

హైదరాబాద్ : నగరంలో కలకలం రేపిన యాంటీ వైరల్ డ్రగ్స్ దందాపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఢిల్లీ, చెన్నై, గుజరాత్‌ల నుంచి అక్రమంగా డ్రగ్‌ను సరఫరా చేసినట్లు విచారణలో తెలిసింది.

డీలర్ల నుంచి రూ.30 వేలకు కొనుగోలు చేసిన ముఠా ఆ డ్రగ్‌ను రూ.లక్షకు అమ్ముతున్నట్లు విచారణలో వెల్లడైంది. కరోనా యాంటీ వైరల్ మెడిసిన్ విక్రయించేందుకు ముఠా సభ్యులు విమానాల్లోను ప్రయాణం చేశారు. కాగా బ్లాక్ మార్కెట్‌లో కోవిడ్ డ్రగ్ విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఠా సభ్యుడు గగన్ ఖురానాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం విచారించగా పలు విషయాలను వెల్లడించాడు. ఆక్ట్రమా, కోవిఫర్ మందులను చెన్నై, హైదరాబాద్‌లో ముఠా అమ్మకాలు నిర్వహించింది. అంతేకాకుండా యాంటీవైరల్ డ్రగ్స్ మాఫియా వెనకాల రెండు ప్రైవేట్ ఆస్పత్రుల హస్తం ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ముఠా సభ్యులు చెప్పిన రెండు ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. డాక్టర్ల పేరుపై కరోనా యాంటీవైరస్ డ్రగ్ తెప్పించి.. రూ.30 వేల విలువైన డ్రగ్‌ను లక్షా 20 వేలకు విక్రయిస్తున్నారు. అలాగే రూ.5 వేల విలువైన డ్రగ్‌ను 50 వేలకు అమ్ముతున్నట్లు తేలింది. ఆస్పత్రికి వచ్చిన డ్రగ్‌ను బ్రోకర్ల ద్వారా బ్లాక్ మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్లు నిందితులు చెబుతున్నారు. దీనిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరింత లోతుగా విచారణ చేపడుతున్నారు. ముఠా సభ్యుల నుంచి 35.5 లక్షల రూపాయల విలువ చేసే మెడిసిన్ స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. మందుల విషయంలో ఫార్మ కంపెనీల డిస్టిబ్యూటర్స్, మెడికల్ రిప్రజెంటేటివ్స్, మెడికల్ షాపు యజమానులు జాగ్రత్తగా ఉండాలని పోలీసు కమిషనర్ అంజనీకుమార్ హెచ్చరించారు.

## కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం: మమత

కోల్‌కతా : దేశంలో కరోనా వైరస్ వేగంగా విజృంభిస్తూనే ఉంది. మహమ్మారి కట్టడిలో విధులు నిర్వహిస్తున్న కరోనా వారియర్స్ సైతం కోవిడ్ బారినపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులెవరైనా కరోనా కారణంగా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. బుధవారం ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో భాగంగా మమతా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు రాష్ట్రంలో 12మంది ప్రభుత్వ ఉద్యోగులు కరోనాకు బలయ్యారని ఆమె పేర్కొన్నారు. కరోనా కట్టడిలో ఫ్రంట్ వారియర్స్‌గా ఉన్న వైద్యులు, పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు ఎవరైనా వైరస్ బారిన పడి మరణిస్తే 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని మమతా స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రైవేటు రంగంలోని వారికి కూడా ఇదే విధమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కరోనా కేసులు అధికమవుతున్నందున ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరిస్తూ, సామాజిక దూరాన్ని పాటించాలని కోరారు. రానున్న కాలంలో టెస్టింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచుతామని ఆమె పేర్కొన్నారు. గత 24 గంటల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 1,589 కొత్త కరోనా కేసులు నమోదుకాగా 20 మంది మరణించారు.

## ఆరోగ్య సమస్యలుంటే అధైర్య పడొద్దు

# ప్రభుత్వం అండగా వుంటుంది

- కరోనా నిర్ధారణ పరీక్షలకు ఆర్టీసీ సంజీవని బస్సులు
- వ్యాధి లక్షణాలు వున్నవారు పరీక్షలు చేయించుకోవాలి
- జిల్లాకు కేటాయించిన బస్సులను ప్రారంభించిన మంత్రి
- సంజీవనిలో మంత్రి బొత్సకు కరోనా నిర్దారణ పరీక్ష
- నెగటివ్ గా వచ్చినట్లు నిర్ధారించిన వైద్యులు

\- మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం : కరోనాతో సహా ఏ ఇతర ఆరోగ్య సమస్యలు వున్నవారు అధైర్య పడాల్సిన పనిలేదని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అవసరమైన చికిత్సను ఎలాంటి ఖర్చులేకుండా ఉచితంగా అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా రూపొందిస్తుందని పేర్కొన్నారు. కరోనా నిర్ధారణ పరీక్షల కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్.టి.సి) సంజీవని పేరుతో రూపొందించిన రెండు మొబైల్ టెస్టింగ్ బస్సులను మంత్రి గురువారం నగరంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రారంభించారు. ఒక్కొక్కటి రూ.45 లక్షలతో రూపొందించిన ఈ బస్సుల్లో ఒకేసారి పది మంది వ్యక్తుల నుండి నమూనాలు సేకరించే అవకాశం వుంటుందని పేర్కొన్నారు. జిల్లాకు నాలుగు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 52 బస్సులను సంజీవని మొబైల్ టెస్టింగ్ బస్సులుగా రూపొందించారని, త్వరలో మరో రెండు బస్సులు జిల్లాకు వస్తాయని చెప్పారు. ఈ బస్సుల్లో ర్యాపిడ్ ఏంటిజెన్ టెస్టులు నిర్వహిస్తారని, ఈ పరీక్షలు చేయించుకున్న వారికి కేవలం ఐదు నిముషాల్లోనే వ్యాధి నిర్ధారణ జరిపి పరీక్షల ఫలితాలు తెలియజేస్తారని పేర్కొన్నారు. కరోనా వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు తమ సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. వారికి ప్రభుత్వం ఉచితంగానే చికిత్స అందించి వారు ఆ వ్యాధి నుండి కోలుకొనే వరకు అయ్యే ఖర్చునంతా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. జిల్లాకు కేటాయించిన నాలుగు సంజీవని మొబైల్ టెస్టింగ్ బస్సులను జిల్లా కేంద్రంతో పాటు పార్వతీపురం, సాలూరు, బొబ్బిలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ఆ సమీప గ్రామాల వారంతా అక్కడికి వచ్చి పరీక్షలు చేయించుకొనేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

జిల్లాలో కరోనా నిర్ధారణ పరీక్షలు పెద్ద ఎత్తున చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 52,535 కరోనా నిర్ధారణ కోసం శాంపిల్స్ సేకరించగా, ఇందులో 50,156 మందికి నెగటివ్‌గా ఫలితం వచ్చిందని, 1,073 మందిరి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ జరిగిందన్నారు. వారిలో 425 మంది ఆసుపత్రిలో చికిత్స పొంది ఇప్పటికే ఆరోగ్యవంతులుగా డిశ్చార్జి అయ్యారని పేర్కొన్నారు. జిల్లాలో కరోనా వ్యాధికి గురై ఆరుగురు మరణించారని చెప్పారు. ప్రజలు తమ సాధారణ దైనందిన వ్యవహారాలను, జీవనాన్ని కొనసాగిస్తూనే కరోనా నియంత్రణ జరగాలనేది ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఉద్దేశ్యమని మంత్రి బొత్స చెప్పారు. కరోనా వ్యాధిగ్రస్తుల్లో తీవ్ర సమస్యలు వున్న వారిని ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్సలు అందిస్తున్నామని, వ్యాధి తీవ్రత తక్కువగా వున్న వారికి, వ్యాధి లక్షణాలు లేకుండా పాజిటివ్ గా నిర్ధారణ అయిన వారికి ఇంటిలోనే వుంటూ చికిత్స పొందడం లేదా కోవిడ్ కేర్ సెంటర్లలో క్వారంటైన్ వుండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కరోనా నిర్ధారణ పరీక్షల ఫలితాలు జాప్యం కాకుండా చర్యలు చేపడుతున్నామని, ర్యాపిడ్ ఏంటిజెన్ టెస్టుల ద్వారా వెనువెంటనే ఫలితం వస్తుందని చెప్పారు. మంత్రి బొత్సకు సంజీవని లో కరోనా పరీక్ష- నెగటివ్ గా నిర్ధారణ కరోనా నిర్ధారణ పరీక్షల కోసం సంజీవని బస్సులను ప్రారంభించిన మంత్రి బొత్స సత్యనారాయణ అదే బస్సులో తాను కూడా నిర్ధారణ పరీక్ష చేయించుకున్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సీతారామరాజు నేతృత్వంలోని వైద్య బృందం మంత్రి నుండి స్వాబ్ ను సేకరించి నిర్ధారణ పరీక్ష చేశారు. కేవలం ఐదు నిముషాల వ్యవధిలో ఫలితం తెలియజేశారు. మంత్రి నుండి సేకరించిన స్వాబ్ నెగటివ్‌గా నిర్ధారణ జరిగినట్లు ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్, పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రవికుమార్, ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రూ.1000 కి మంచి ఖర్చయ్యే చికిత్సలన్నింటికీ వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీలో చికిత్సలు అందిస్తున్నామని, ఈ పథకం కింద గతంలొ 1,059 జబ్బులకు చికిత్స అందించేవారని, 2200 జబ్బులకు నేటి నుండి జిల్లాలో చికిత్స పొందే అవకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో తొలుత ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించారని, మన జిల్లా సహా రాష్ట్రంలోని మరో ఐదు జిల్లాలో నేటి నుండి ఈ సదుపాయాన్ని అమలులోకి తెస్తూ ముఖ్యమంత్రి ఈ పథకాన్ని నేటి నుండి ప్రారంభించారని చెప్పారు. జిల్లా ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకంలో కరోనాకు కూడా చికిత్స అందిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ కరోనా వచ్చినవారు అధైర్య పడకుండా వ్యాధికి చికిత్స పొందాలన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో వీధుల్లో సంచరిస్తూ చెత్త సేకరించే వారికి పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన శానిటేషన్ కిట్లను మంత్రి ప్రారంభించారు. మాస్క్, శానిటైజర్, సబ్బు, చేతి గ్లౌజ్ లతో కూడిన కిట్లను మంత్రి పలువురు వీధి కార్మికులకు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీల్లోనూ ఇదే తరహాలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో కిట్లను పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. మెప్మా పి.డి. కె.సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల సంచలనం


బి.రుచిత
మార్కులు : 488/500


ఎం.సాయితేజ
మార్కులు : 488/500


దెబో స్మితాపాల్
మార్కులు : 487/500


ఎం.శ్రీ ఉదయ్ వంశీ
మార్కులు : 486/500


జె.సాయి వెంకట్ సూరజ్
మార్కులు : 485/500


కె. వెంకటసాయి సిద్ధార్థ్
మార్కులు : 485/500

విశాఖపట్నం : టిఐటీలలో అడ్మిషన్లు సాధించడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీచైతన్య స్కూల్, టెక్నో విద్యార్థులు నిన్న విడుదలైన 10వ తరగతి (సిబిఎస్ఇ) పరీక్షా ఫలితాలలో కూడా అత్యధిక మార్కు లతో అద్భుత విజయాన్ని సాధించారు. ఒక్క విశాఖపట్నం సిటీ నుండే 15 మంది విద్యార్థులు 480కు పైగా మార్కులు సాధించి టాపగా నిలిచి సంచలనం సృష్టించారు. 6గురు విద్యార్థులు 485(97%) పైగా మార్కులు సాధించి మరే ఇతర విద్యా సంస్థలకు అందనంత ఎత్తులో అగ్రస్థానాన నిలిచారు. (1) బి.రుచిత- 488 (2) ఎమ్.సాయి తేజ ం 488 (3) డిస్మిత పాల్- 487 (4) ఎమ్.శ్రీ ఉదయ వంశీ - 486 (5) జె.శ్రీ వెంకట్ సూరజ్ - 485 (6) కె.వి.ఎస్. సిద్ధార్థ్ - 485 (7) కె.జ్యోతి శ్రీ విద్య-484 (8) కె.వి.ఎస్.ఎస్.పవన్ కుమార్- 484 (9) వి.వి. రాజు 484 (10) అంకిత్ వర్మ483 (11) హేమంత్ కుమార్ బెహ్రా- 483 (12) ఎమ్.లిఖిత్ సాయి - 483 (13) ఆర్.బట్టాచార్య - 482 (14) అక్షిత తివారి - - 482(15) ఎల్.వి.వి.ఎస్.వంశీ - 480 అలాగే 475 (95%) మార్కులకు పైగా 31మంది విద్యార్థులు మరియు 450 (90%) మార్కులకు పైగా 101మంది విద్యార్థులు సాధించి రికార్డు సృష్టించారని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్. - ఎమ్.వి.సురేష్ తెలిపారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లక్ష్యంగా ప్రిపేర్ అయ్యే మా విద్యార్థులు 10వ తరగతి (సిబిఎస్ఇ)పరీక్షలలో కూడా నెం.1 ఫలితాలను సాధించడం నిజంగా సంచలనమేనని పేర్కొన్నారు. అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థు లకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపకులకు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్. బి.ఎస్.రావు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అకడమిక్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ తాము ప్రత్యేకంగా రూపొందించిన టెక్నో, సి-బ్యాచ్, సి-ఐపియల్ మరియు మెడికాన్ వంటి ప్రోగ్రామ్స్, ఫేజ్ రివిజన్ ప్రోగ్రామ్స్ మరియు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించి ప్రోత్సహించడం ద్వారానే తాము ఇటువంటి ఫలితాలను సాధించగలిగామని ఆమె తెలియజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షలలో కూడా శ్రీచైతన్య విద్యార్థులే అత్యధిక ర్యాంకులను సాధిస్తూ ఇండియాలోనే నెం.1 స్కూల్స్ గా నిలిపారన్నారు.ఈ సందర్భంగా రీజనల్ ఇన్ ఛార్జెస్ - ఆలీ, ఆశిబాబు మరియు రమణ, ప్రిన్సిపాల్స్ - సూర్యనారాయణ, సాయి, లతా సువర్ణ, శ్రీలక్ష్మి, అనుపమ, జోనల్ డీన్ రాజేష్ మరియు అకడమిక్ డీన్లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# సిబియస్ఇ ఫలితాల్లో విజయభేరి మ్రోగించిన శ్రీప్రకాష్ విద్యార్థులు


10th - ఆదిత్య శ్రీరాం గురలా (96.20%)


10th - బరనల్లీ ముండ్ (96.40%)


10th - స్నిగ్ధ ముదమ్


బిఇఏ -బసవ ఎన్ఎస్ఎస్ఎన్ శశాంక్ చింతా (91.00%)

పెద్దాపురం : రామారావు పేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల విద్యార్థులు మరొక్కసారి తమ సత్తా నిరూపించారు. 2019-2020 సంవత్సర ఫలితాల్లో ఇంటర్ బైపీసీ విభాగంలో అశుతోష్ శర్మ 482 మార్కులు సాధించి 96.4% తో మొదటి స్థానంలో, బి.సంజన నందిని 474 మార్కులు సాధించి 94.8%తో ద్వితియ స్థానంలో నిలువగా, ఎంపీసీ విభాగంలో సి. హెచ్ సాహితీ ప్రియతమ్ 476 మార్కులు సాధించి 95.2%తో, బిఇఏ విభాగంలో సిహెచ్. శషాంక్ 455 మార్కులతో 91%తో, ఎంఇఏ విభాగంలో జి.సాయి రిషిత 422 మార్కులతో 84.40%తో మొదటి స్థానంలో నిలిచారు. 100% ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 27 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధిస్తే 73 మంది 80% మార్కులు సాధించారు.

పదవతరగతి ఫలితాల విషయానికి వస్తే 100% ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 482 మార్కులతో 96.4%తో బర్నాలీ ముండ్ మొదటి స్థానాన్ని, ఆదిత్య శ్రీరామ్ 481 మార్కులతో 96.2%తో ద్వితీయస్థానాన్ని, ఎమ్.స్నిగ్ధ 475 మార్కులతో 95%తో తృతియ స్థానాన్ని సాధించారు. అంతే కాకుండా అన్ని సబ్జెక్టుల్లో 90% పైన 24 మంది విద్యార్థులు, 80% పైన 13 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.

ఈ ఫలితాల సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్.విజయ ప్రకాష్ మాట్లాడుతూ 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరిని అభినందించారు. విద్యార్థులకు ఒత్తిడి లేకుండా అత్యున్నత విద్యను అందించా లన్నదే తమ లక్ష్యమని వివరించారు. ఈ విజయంలో పాత్ర పోషించిన ఉపాధ్యా యులతో పాటు, విద్యార్థుల తల్లి తండ్రుల సహాయసహకారాలు కూడా మరువలేనివని కొనియాడారు.విజయం సాధించిన విద్యార్థులకు సీనియర్ ప్రిన్సిపాల్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తిగారు, అకాడమిక్, కల్చరల్ కోఆర్డినేటర్లు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.


బైపీసీ - అశుతోష్ శర్మ (96.40%)


బైపీసీ - శ్రీ సంజన నందిని బట్టు (96.80%)


ఎంఇఏ - శ్రీ రిషిత గరపతి (84.4%)


ఎంపీసీ - సాహితి ప్రియతమ్ చల్లా (95.20%)

# పేదల కుటుంబాలకు కేఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది

## ట్రస్ట్ ఛైర్మన్ కందుల నాగరాజు



విశాఖపట్నం : సుందర, ప్రశాంత నగరమైన విశాఖలోని పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపట్ల కేఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు విచారం వ్యక్తం చేశారు. ఎప్పటిలాగే గురువారం 32వ వార్డులో పర్యటించిన నాగరాజు ప్రజల క్షేమసమాచారాలను తెలుసుకుంటూ, విజృంభిస్తున్న కరోనా వైరస్ పట్ల తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొన్ని ప్రైవేట్ పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం గా వ్యవహరించడంవల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నట్లు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సహృదయంతో ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇచ్చి ఆ కుటుంబాలకు చేయూత నిస్తున్నారని కొనియాడారు.బాధిత కుటుంబాలకు నాగరాజు సంతాపం తెలియజేశారు. అలాగే కరోనా వైరస్ బాధితుల సంఖ్య రోజురోజుకు పెరగడం పట్ల నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు. తమ ట్రస్ట్ ద్వారా వార్డ్ ప్రజలందరికీ నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీ చేశామని, అవసరమైన, కష్టాల్లో ఉన్న పేదలకు ఇంకా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నాగరాజు తెలియజేశారు.

పేదలకు సేవ చేసేందుకే ట్రస్ట్ స్థాపించినట్లు కందుల పునరుద్ఘాటించారు.

# జివియంసి పరిధిలో కరోనా రక్కసి దారుణంగా విజృంభిస్తోంది

## వివిఎమ్ఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : జివియంసి పరిధిలో కరోనా రక్కసి దారుణంగా విజృంభిస్తోందని వివిఎమ్ ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ విల్లూరి భాస్కర రావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం జ్ఞానాపురం హోల్ సేల్ కూరగాయల మార్కెట్ సముదాయంలో పనిచేసే కళాసీలకు కరోనావైరస్ పట్ల విల్లూరి అవగాహన కల్పించారు.మాస్కు ఎలా ధరించాలి. చేతులు శానిటైజర్ తో ఎలా శుభ్రపరుచుకోవాలనే దానిపై ప్రత్యక్షముగా విల్లూరి పాల్గొని చూపించారు. ఈ సంద ర్భంగా విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ మార్కెట్లో పనిచేసే కళాసీలకు శుభ్రతగురించి అవగాహన కల్పించి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.విశాఖ నగరంలో నానాటికీ వైరస్ వ్యాపిస్తోందని, ప్రజలు అన్నిరకాల జాగ్రత్తలను తీసు కోవాలని విల్లూరి విజ్ఞప్తి చేశారు. రోగనిరోధకశక్తి పెంచుకునేలా అహారనియమాలను పాటించాలని, తాజా ఆహారాన్ని తీసుకోవాలని విల్లూరి కోరారు. నిలువ ఉంచిన ఆహారం జోలికి పోవద్దని, అవకాశమున్నంతవరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలని విల్లూరి విజ్ఞప్తి చేసారు. విటమిన్ సీ ఉన్న నిమ్మకాయవంటి వాటికీ ప్రాధాన్యమివ్వాలని విల్లూరి కోరారు. కరోనా వైరస్కు పేద, ధనిక, కుల, మత, సామాన్య, సెలబ్రిటీ వంటి బేధాలు లేవని విల్లూరి ప్రాధాన్యమివ్వాలని విల్లూరి కోరారు. కరోనా వైరస్ కు పేద, ధనిక,కుల,మత,సామాన్య, సెలబ్రిటీ వంటి బేధాలు లేవని విల్లూరి వాఖ్యానించారు. ప్రజలందరూ ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించి కరోనా వైరస్ నిరోధానికి కృషిచేయాలని విల్లూరి కోరారు.

విల్లూరి తో పాటు ట్రస్ట్ సభ్యులు కూడా అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చోడవరం పౌరసరఫరాల గోదాం వద్ద రేషన్ డీలర్ల ధర్నా

**- రేషన్ డీలర్ల సమస్యలు దక్షిణం పరిష్కరించాలి - యూనియన్ అధ్యక్షులు బైన ఈశ్వరరావు**

చోడవరం : రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని కోరుతూ చోడవరం, చీడికాడ రేషన్ డిపో డీలర్లు గురువారం నిర్వహించారు. చోడవరం పౌరసరఫరాల శాఖ గోదాం వద్ద నిర్వహించారు . ఈ సందర్భంగా చోడవరం, చీడికాడ మండలాల రేషన్ డీలర్ల అధ్యక్షులు బైన ఈశ్వరరావు, నందారం చిన్న అప్పారావు మాట్లాడుతూ ఐదు నెలల పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే విడుదల చేయాలని, రేషన్ సరుకులు లేబర్ కు దింపుడు కూలి ఇవ్వాలని, రేషన్ డీలర్లకు భీమా సౌకర్యం కల్పించాలని, శానిటేషన్, సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్డు దారుని వేలిముద్రలు వేయుటకు డీల ర్లకు బదులుగా విఆర్వో, గ్రామ సచివాలయ ఉద్యోగులను నియమించాలని కోరారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం, చీడికాడ మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.


పౌరసరఫరాల గోదాం వద్ద ధర్నా చేపడుతున్న చోడవరం, చీడికాడ మండలాల రేషన్ డీలర్లు

# దేవరాపల్లి ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

- ఉపాధి హామీ కార్యాలయం ఎదుట సీపీఎం ఆందోళన



దేవరాపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు నిలుపుదల చేయడంతో ఉపాది కూలిలు పెద్ద ఎత్తున ఉపాది హామి కార్యాలయం ఎదుట పనులు చేసి నిరసన గురువారం తెలిపారు. పని అయిన చూపండి.. తిండి అయినా పెట్టండి అంటు అధికారులును నిలదీశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్. రాజు మాట్లాడుతూ, ఈ సంవత్సరం పనులు ఆలస్యంగా మొదలు పెట్టడం జరిగిందని 50 రోజులు అయిన పనులు పూర్తి కాకుండా పనులు లేవని చెరువులు నీళ్ళు చేరాయని చెప్పడం సరికాదని అన్నారు. పక్కగ్రామాలకు అయిన కూలీలు వెళ్ళడానికి సిద్ద పడిన పనులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. ఎదోవిదంగా పనులు కల్పించి ఆదుకోవాలని కోరారు. కరోనా వైరస్ వలన వేరే పనులు కు వలసలు వెళ్ళడానికి అవకాశం లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటు వంటి సమయంలో కష్టకాలంలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సంవత్సరం ప్రతి కూలికి రెండు వందలు రోజులు పనులు కల్పించాలని రూ.300 కూలి పెంచాలని లాక్ డౌన్ కాలం లో 40 రోజులు పనులు నష్టపోయిన కూలీలు కు 7500 ఆర్థిక సాయం చేయాలని,స్లే సిప్ లు వెంటనే ఇవ్వాలని కోరారు.

బైట ఉన్న టెక్నికల్ అస్టెంటు ప్రసాద్ ,వీ ఆర్ పి సన్యాసిరావు అక్కడకు చెరుకుని ,రేపటి నుండి పనులు కల్పిస్తామని అవసరమైతే పక్కగ్రామాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. అంతటితో కూలీలు శాంతిం చారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రైలుపట్టాలు ప్రజలవి, స్టేషన్లు ప్రజలవి...

# రైళ్లు మాత్రం ప్రైవేటు పారిశ్రామిక వేత్తలకా? :- సీపీఐ




విశాఖపట్నం : ప్రజా రవాణాలో భారతీయ రైల్వేలు అత్యంత కీలక పాత్ర నిర్వహిస్తున్నాయని, సామాన్య, పేద ప్రజలకు అందు బాటులో ఉన్న రవాణ సౌకర్యం రైల్వేలేనని వీటి ప్రయివేటీ కరణను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నట్టు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్య నారాయణ మూర్తి తెలిపారు. అనేక దేశాలలో రైల్వేల ప్రైవేటీ కరణ మంచి ఫలితాలు ఇవ్వలేదని బ్రిటన్ లాంటి దేశంలో తిరిగి ప్రభుత్వం రైల్వే నిర్వహణ భాత్యతలు చేపట్టిందని తెలియజేశారు. రైళ్ల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద 100 అడుగుల బ్యానరును ప్రదర్శిస్తూ గురువారం సిపిఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఎంపికచేసిన 109 రూట్లలో 151 ప్రయివేటు రైళ్లు సర్వీసులను ప్రధాన నగరాలు 50 రైల్వేస్టేషన్లలో అధానీ పోర్ట్, టాటారియాలిటీ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎస్ఎల్ గ్రూప్, బొంబార్డియర్ ఇండియా, మక్వర్ గూప్ తదితర 25 ప్రైవేటు పారిశ్రామిక వేత్తలకు 35 సం౹ సుధీర్ఘ లీజుకి ఇస్తూ నడపడానికి రైల్వే శాఖ నిర్ణయించిందన్నారు. రైల్వే పట్టాలు, రైల్వే స్టేషన్లు తదితరాలు ప్రజలవని, రైళ్ల ప్రయివేటీకరణ వల్ల టిక్కెట్టు ఛార్జీలు పెరిగి, సామాన్యులు ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లాభాలు వస్తున్న రైల్వేని, ప్రయివేటీకరించాలని చూడడం దారుణమని, దీని వల్ల ప్రజలు నష్టపోతారని, పెట్టుబడులు పెట్టేవారికే ప్రయోజనమని చెప్పారు. రైల్వేలు లాభాలు గడిస్తున్నా ప్రయివేటీకరణకు కేంద్రం మొగ్గుచూపడం వెనక కారణాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటనలకేనా? ఎప్పుడు ఏర్పాటుచేస్తారని సత్యనారాయణ మూర్తి సూటిగా ప్రశ్నించారు. దీని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోరు ఎత్తడం లేదని దుయ్యబట్టారు. ప్రయి వేటు రైళ్ళలో ఛార్జీలను ప్రయివేటు ఆపరేటర్లే నిర్ణయిస్తారన్నారు. ఇటీవల విశాఖకు వచ్చిన ఎల్టెచ్బి కోచ్లు ఎక్కడికి వెల్లాయో ఎవరు తీసుకెళ్లారు చెప్పాలని డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్న రైళ్లను ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి రైళ్లను ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి పూనుకున్నందున రైల్వే శాఖకు వస్తున్న ఆదాయంలో అగ్రభాగం ప్రైవేటు పారిశ్రామిక వేత్తల చేతుల్లోకి వస్తుంది ఇది ప్రజానీకానికి తీవ్ర నష్టం కలుగజేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా, నగర కార్యదర్శులు బాలేపల్లి వెంకటరమణ, ఎం పైడిరాజు, సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్, కార్యవర్గ సభ్యులు పి ఈశ్వరరావు, ఆర్ శ్రీనివాసరవు, బి వెంకట్రావు, జి రాంబాబు,పి చంద్రశేఖర్, నాయకులు ఎం మన్మదరావు, జయ, లక్ష్మణ రావు, పి వి రావు, పనింద్ర, అప్పలరాజు, రాంబాబు, గణపతి, నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగ్ పికర్లు, యాచకుల సంరక్షణకు 'మెప్మా' కోవిడ్ కిట్లు

## కోవిడ్ బారి నుంచి రక్షణ పొందేందుకు కోవిడ్ కిట్ల పంపిణీ

**- రూ.70విలువ గల కిట్లను ర్యాగ్ పికర్లు, యాచకులకు, నిస్సహాయులకు పంపిణీ చేస్తున్న మెప్మా**

**- రెండు సబ్బులు, ఆరు మాస్కులుతో 'కోవిడ్ కిట్ల' పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన మెప్మా**

**- గుంటూరులో ర్యాగ్ పికర్లకు కోవిడ్ కిట్లను పంపిణీ చేసిన మెప్మా మిషన్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి**



విశాఖపట్నం : కోవిడ్ ప్రభలుతున్న నేపధ్యంలో పాటించవలసిన స్వీయ రక్షణ నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా). కోవిడ్ మహమ్మారి చాప క్రింద నీరుల వ్యాప్తి చెందుతుంది. ఎటువంటి వర్గ బేధాలు, తారతమ్యాలు లేకుండా విస్తరిస్తూ ప్రజలలో భయాందోళనలు రేకెత్తి స్తుంది. ఈ నేపధ్యంలో దయనీయ స్థితిలో ఉన్న ర్యాగ్ పికర్లు(చేత్తేరుకునేవారు), యాచకులు, నిస్సహాయులు, నిరాదారులు కోవిడ్ బారిన పడకుండా సంరక్షించేందుకు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చర్యలు చేపట్టారు. ఈ చర్యలలో భాగంగా రెండు సబ్బులు, ఆరు మాస్కులుతో రూ.70 విలువ గల " కోవిడ్ కిట్ల" ను ర్యాగ్ పికర్లు(చేత్తేరుకునేవారు), యాచకులకు పంపిణి చేసే కార్యక్రమాన్ని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. గుంటూరులో నిర్వహించిన ఈ ర్యాగ్ పికర్లకు కోవిడ్ కిట్లను పంపిణి కార్యక్రమంలో మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీమతి వి.విజయ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ చర్యలు తీస్కోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యంగా తరచూ చేతులను శుభ్రం చేస్కునే అలవాటు చేసుకోవాలని చెత్త ఏరుకునే మహిళకు సూచించారు. వీరందరికీ ఆర్ధిక తోడ్పాటు అందించేందుకు ర్యాగ్ పికర్లను సంఘాలుగా ఏర్పాటు చేసి తోడ్పాటు అందించడమే కాకుండా కోవిడ్ ప్రభలుతున్న నేపధ్యంలో పాటించవలసిన స్వీయ రక్షణ నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై క్షేత్ర స్థాయిలో ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరిరక్షణ పై చైతన్యం చేస్తున్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా ర్యాగ్ పికర్లకు కోవిడ్ కిట్లను అందించి వీరితో మాట్లాడి వారి ప్రస్తుత స్థితిగతులపై వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా మిషన్ డైరెక్టంవి.విజయలక్ష్మితో పాటు పరిపాలన అధికారి ఎన్. అమరయ్య, రాష్ట్ర మిషన్ మేనేజర్లు ఎన్.ఎన్.ఆర్ శ్రీనివాస్, సావిత్రి , గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ అధికారి డీ.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటిలలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మంచి స్పందన లభించడంతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనడం వలన విజయవంతమవడం జరిగింది.

# అధికారులపై మంత్రి ఆగ్రహం



యానాం : యానాం లో కరోనా వైరస్ నియంత్రణకు సంబంధించి అధికారులు వ్యవహరించిన తీరుపై పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యానాం పరిపాలనాధికారి కార్యాలయంలో గురువారం ఉదయం ఉన్నాతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ యానాంలో రోజు రోజుకు కరోనా వైరస్ కేసులు పెరుగుతుండడంతో ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై అధికారులను ఆరా తీశారు.అయితే వైరస్ నియంత్రణలో ఆయా శాఖలకు సంబంధించి సమన్వయం లేకుండా వ్యవహ రిస్తున్న అధికారులు తీరుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా కరోనా నియంత్రణకు సంబందించి పలు అంశాలను చర్చించారు. రానున్న రోజుల్లో కరోనా కేసులు మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వైరస్ నియంత్రణకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.అనంతరం అధికారు లతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతున్న కరోనా పాజిటివ్ వచ్చిన రోగులను సందర్శించి వారికి అందే వైద్యం సదుపాయాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.రోగులతో కరోనా సోకిందని అధైర్య పడవద్దని నిబ్బరంగా ఉండి ధైర్యం తెచ్చుకోవాలని సూచించారు .ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే స్వయంగా ఫోన్ చేయాలని రోగులకు సూచిం చారు. రోగులకు మెరుగైన వైద్యం సదు పాయాలు అందించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. రోజు రోజుకి పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఐసోలేషన్ వార్డులో పెంచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఐసోలేషన్ వార్డులో కొరకు విష్ణాలయం వీధిలో గల మునిసిపల్ కళ్యాణ మండపం, మెట్టుకూరు ప్రభుత్వ హైస్కూల్, అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపం,క్వారంటైన్ సెంటర్లనుఅధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమిషనర్ జి గౌరీ సరోజ, ఎస్పి భక్తవత్సలం, ఆరోగ్య శాఖ డిడి కాశీ సత్యనారాయణ, ప్రజా పనుల శాఖ ఈ ఈ దారా సుబ్బరాజు, డిప్యూటీ తాసిల్దార్ జి సత్యనారాయణ, విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ గూటం శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 25 వరకు

# నట్ట నివారణ మందులు పంపిణీ

**- గవరవరం పశువైద్యాధికారి టి.ప్రశాంత్‌కుమార్**



గవరవరం పశు వైద్యశాల వద్ద మేకలకు నట్ట నివారణ మందులు వేస్తున్న పశువైద్యాధికారి టి.ప్రశాంత్ కుమార్

చోడవరం : గొర్రెలు మేకలకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ఈనెల 15 నుంచి 25 వరకు నట్ట నివారణ మందులను వేయడం జరుగుతుందని గవరవరం పశువైద్యాధికారి టి ప్రశాంత్ కుమార్ తెలిపారు. గవరవరం పశు వైద్య శాల ఆవరణలో గురువారం యాభై గొర్రెలు, 100 మేకలకు నట్టల నివారణ మందులను వేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ పశువుల మంద కు సీజనల్ వ్యాధులు రాకుండా నట్టల నివారణ మందులను వేయడంతోపాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అలాగే ఏదైనా అనారోగ్యం బారిన పడిన వాటిని సకాలంలో గుర్తించి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన గొర్రెలు, మేకల పెంపకందార్లు పాల్గొన్నారు.



**మూడు రోజుల క్రితం 29వ వార్డులో కలెక్టరు కార్యాలయానికి ముందు ఉన్న రాత్రి నిరాశ్రయుల వసతి గృహంలో చనిపోయిన వై. శ్రీనివాసరావు అనే ఆయనకు ఆత్మకు శాంతి చేకూరాలని 29వ వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు అక్కడ ఉన్న నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కేబుల్ సతీష్, చోల్లంగి శేఖర్, సింగంపల్లి కొండ, ఉమామహేష్, ముప్పర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.**

# యానాంకు కరోనా నిర్ధారణ యంత్రం

## ఆరోగ్య మంత్రి మల్లాడి



యానాం : యానాం నియోజవర్గంలో కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో రోజు రోజుకి కరోనా పాజిటివ్ కేసులు పెరగడంతో పెరుగు తుండడంతో కరోనా వైరస్ సాధారణ యంత్రం త్వరలో ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం కేటాయించిందని పులిచెర్ల ఆరోగ్యశాఖ మంత్రి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు .గురువారం మంత్రి నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ కరోనా వైరస్ పాజిటివ్ కేసులు పెరుగుతుండడంతో అధికారులలో సమన్వయం లేకుండా వ్యవహరించడంతో యానం లో వైద్య ,ఐసోలేషన్ ,తదితర కరోనా వైరస్ కు సంబంధించిన సదుపాయాలు లేవని వచ్చిన వార్త లేనని అన్ని సదుపాయాలు ఉండి అధికారుల నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో ఇలాంటి రూమర్స్ వచ్చాయి అన్నారు .నేను స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న రోగులను వారికి అందించే సదుపాయాలను అడిగి తెలుసకోవడం జరిగిందన్నారు. అధికారులకు వైరస్ సోకిన రోగులకు ఎటువంటి లోటు రాకుండా చూసుకునే విధంగా ఆదేశించడం జరిగింది అన్నారు.

నిర్ధారణ పరీక్షలు లేటుగా రావడంతో త్వరలో నిర్ధారణ యంత్రమును యానం ప్రభుత్వ ఆసుపత్రికి రానున్నట్లు తెలిపారు .అసోసియేషన్ అవార్డులు కొరకు మెట్ట కూరు ప్రభుత్వ హై స్కూల్, విష్ణాలయం లో గల మున్సిపల్ కళ్యాణ మండపం, పరం పేట హెల్త్ సబ్ సెంటర్, తదితర వాటిని ముందస్తు చర్యల కొరకు పరిశీలించి ఆ ప్రాంతాలలో పాజిటివ్ రోగుల నుంచి చికిత్స అందించనున్నట్లు తెలిపారు .నెగిటివ్ వచ్చిన రోగులకు ఇంటిదగ్గర సదుపాయం లేకపోతే అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపం లో మరో వారం రోజులు క్వారంటైన్ లో ఉంచి వృద్ధాశ్రమం ద్వారా భోజన వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు .ఐసోలేషన్ వార్డులలో బెడ్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్త్ అధికారుల సూచనల మేరకు రోగులను డిశ్చార్జ్ చేయడం చేయడం జరుగుతుందన్నారు. మునిసిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి చెల్లించ వలసిన 80 లక్షల సొమ్ము చెల్లించకపోవడంతో యానాంలో పారిశుద్ధ్యం గత 15 రోజులుగా ఆగిపోయిందని ,కరోనా వైరస్ విజృంభించడంతో పారిశుద్ధ్య పనులు గురువారం నుండి తిరిగి ప్రారంభం అయినట్లు తెలిపారు.

# గల్లంతైన మృతదేహం లభ్యం



చీడికాడ /దేవరాపల్లి : కోనాం జలాశయం లో గల్లంతైన గిరిజనుడి మృతదేహం రెండు రోజుల అనంతరం గురువారం ఉదయం లభ్యమైంది ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి కోణం గ్రామానికి చెందిన కళ్యాణం(49) గ్రామస్థులతో కలిసి మంగళ వారం జలాశయం ఆవలి వైపు గల కొండ పైకి కట్టెపుళ్ళలకై వెళ్లాడు. అనంతరం తిరుగు ప్రయాణంలో పదవపై అదుపుతప్పి జలాశయం లో పడిపోయాడు విషయం తెలుసుకున్న తనతోపాటు కొండకు వెళ్ళిన వారు గ్రామస్తులు తెలుపడం తో గ్రామస్తులు మంగళవారం సాయంత్రం నుండి జలాశయంలో వెతికి నప్పటికీ ఫలితం కనిపించలేదు గురువారం ఉదయం మృతదేహం జలాశయంలో తేలడంతో గ్రామస్తులు ఒడ్డుకు చేర్చారు. ఈ విషయమై బుధవారం ఉదయం స్థానిక పోలీసులకు మృతుని భార్య పార్వతి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సురేష్ కుమార్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలను పర్య వేక్షించారు. గురువారం ఉదయం మృతదేహం లభ్యం కావడంతో ఏఎస్ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు.

# సత్యదేవుని హుండీల లెక్కింపు

## ఆదాయం 18 రోజులకు రూ.22.1 లక్షలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు గురువారం నిర్వహించారు.గడచిన 18 రోజులకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రెండవ రోజు లెక్కింపులో భాగంగా బంగారం 7 గ్రాములు,వెండి 303 గ్రాములు,నగదు రూ.22,01,580/-(ఇరవై రెండు లక్షల.ఒక వెయ్యి,ఐదు వందల ఎనభై రూపాయలు) మరియు విదేశీ మారక ద్రవ్యముతో పాటు రద్దయిన కరెన్సీ రూ.13,500/- లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,డిప్యూటీ ఈవో ఈరంకి.జగన్నాధరావు, ఏసి రమేష్ బాబు,ఏఈవో బ్రమరాంబ, అనంతలక్ష్మి సత్యవతీ దేవి, సూపరింటెండెంట్లు భాస్కరరావు,లక్ష్మణ స్వామి,అనకాపల్లి.ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుస్టేషన్ నందు బైక్ పార్కింగ్ షెడ్ ను ప్రారంభించిన డిఎస్పీ అరిటాకుల శ్రీనివాస్



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు పోలీసు సిబ్బందికి బైక్ పార్కింగ్ చేసుకునే నిమిత్తం నూతనంగా ఏర్పాటుచేసిన బైక్ పార్కింగ్ షెడ్ ను పెద్దాపురం డిఎస్పీ అరిటాకులు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సిఐ వై.రాంబాబు,అన్నవరం ఎస్సై రావూరి మురళి మోహన్ మరియు ఇతర పోలీసు సిబ్బంది హాజరయ్యారు. అనంతరం పెద్దాపురం డిఎస్పీ అరిటాకుల.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా వైరస్ విజృంభిస్తున్న సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజలందరూ అప్రమత్తమై ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే అవసరమైన పనులు పూర్తిచేసుకుని వెళ్లాలని,అలాగే ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద ఉంటూ బయటకు వచ్చినప్పుడు విధిగా మాస్కు ధరించి సామాజిక దూరం పాటిస్తూ తమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.అంతేకాకుండా కరోనా నిర్మూలనకు విధిగా చేతులు శుభ్రం చేసుకోవడం శానిటైజర్ వాడటం శుభ్రంగా ఉండటం ప్రజలు అలవాటు చేసుకుని మన సాటివారిని వారితో పాటు మన గ్రామాన్ని జిల్లాని రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని ఆయన తెలిపారు.

# రైతులకు అందించే పరికరాలు పరిశీలించిన ఎంపీ మాధవి



పరికరాలను పరిశీలిస్తున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : ట్రికార్ ద్వారా సబ్సిడీపై రైతులకు అందించే పరికరాలను అరకు ఎంపి గొడ్డేటి మాధవి గురువారం పరిశీలించారు. కొయ్యూరు మండలం జీడి మామిడి రైతు లకు ఆధునిక పరికరాలను అందజేస్తూ వ్యవసాయాన్ని మరింత సులభతరంగా చేసేం దుకు ట్రికార్ ద్వారా సబ్సిడీ పై రైతులకు అగ్రికల్ ఇంటర్క లిటివేటర్, ఐదు రకాలలో కూడిన పరికరాలను అందజేసినట్లు అల్లూరి ఎఫ్‌పిఒ వెంకట రమణ ఎంపికి వివరిం చారు. ప్రస్తుతం దీని ధర మార్కెట్లో లక్ష 80వేలు ఉండగా కేవలం 18 వేల రూపాయలకు సబ్సిడీ పై రైతులకు అంద జేస్తున్నట్లు వెంకటరమణ తెలిపారు. కాగా ఇప్పటివరకు 130 యూనిట్స్ రైతులకు అంద జేసినట్టు తెలిపారు. అనంతరం ఎంపీ అగ్రికల్ ఇంటర్కల్టివేటర్ యొక్క పనితీరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి భర్త శివప్రసాద్, వైసిపి యువ నాయకులు గొడ్డేటి మహేష్ పాల్గొన్నారు.

# తురువోలు లో అగ్నిప్రమాదం

## రూ.40వేలు ఆస్తి నష్టం



చీడికాడ /దేవరాపల్లి : మండలంలోని తురువోలు లో బుధవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ పశువుల పాక దగ్ధం కాగా సుమారు 40 వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మధు పాక సోమినాయుడు అనే రైతు తన కల్లాల్లో పశువుల పాకఉంది, పక్కన గడ్డి మెట్లువేసి ఉన్నాడు అయితే పశులపాకలో 7పాడి గేదెలను కట్టి రాత్రి ఇంటికి చేరుకున్నాడు బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి గడ్డి మెట్ల తో పాటు పశువుల పాక అగ్నికి ఆహుతైంది మంటలు చెలరేగడంతో ఆరు పాడి గేదెలు కట్టలు తెంచుకొని పారిపోగా ఓ పాడిగేదె మంటల్లో చిక్కుకొని మృతి చెందింది పాడిగేదె తో పాటు గడ్డి మేట్లు అగ్నికి ఆహుతయ్యాయి సంఘటనపై పై రెవెన్యూ అధికారులు విచారిస్తున్నారు.

# యానాంలో 58 కి చేరిన కరోనా పాజిటివ్ కేసులు

యానాం : యానాం లో గురువారం మరో మూడు పాజిటివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం 58 కేసులు ఇప్పటివరకు నమోదయినట్లు ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా తెలిపారు. కొత్తగా నమోదైన ప్రాంతాలు సిద్దార్థ నగర్ 1, పరంపేట1, కొత్త పేట లో ఒకటే చొప్పున నమోద య్యాయని ఈ ప్రాంతాలను కంటోన్మెంట్ జోనల్ గా చెడు జరిగిందని ఈ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. వైరస్ సోకిన వ్యక్తులను ప్రభుత్వ ఆసుపత్రి ఐసోలేషన్ వార్డులకు తరలించినట్లు తెలిపారు.

# డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మాస్కులు, శానిటైజర్స్ పంపిణీ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఎన్.యస్ .యస్. యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అప్పారావు సమక్షంలో కోవిడ్-19 నివారణలో భాగంగా విద్యార్థులకు మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ రంగ నాయకులు, జి.సూరిబాబు, ఎమ్.సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆదిత్యునికి క్షీరాభిషేకం



శ్రీకాకుళం : ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి వైభవంగా క్షీరాభిషేకం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ గారి ఆధ్వర్యంలో ని అర్చక, వైదిక బృందం గురువారం ఉదయం నాలుగు గంటలకు స్వామివారికి అభిషేకం జరిపారు. పాలు, పెరుగు, తేనె, పంచదార, నెయ్యి, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి క్షీరాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ గారు మాట్లాడుతూ కర్కాటక సంక్రమణం (దక్షిణాయన పుణ్యకాలం) ఆషాడ బహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకం జరిపించామన్నారు. అలాగే సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ సేవకు భక్తులు ఎవరినీ అనుమతించలేదు.

### ఘనంగా ఆదిత్యుని కళ్యాణం

శ్రీకాకుళం జిల్లా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో ఘనంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఆషాడ బహుళ ఏకాదశిని పురస్కరించుకొని స్వామి వారికి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ గారు తెలిపారు.

గురువారం ఉదయం 8 గంటలకి కల్యాణం ప్రాంభించారు.

వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగిందని ఆలయ ఈవో వి. హరి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ...

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ సేవకు భక్తుల ఎవరినీ అనుమతించ లేదని తెలిపారు.



# సింహాచలం గోశాలలో పాతవారిని నియమించాలి

## దేవదాయ శాఖ ప్రత్యేక కమిషనర్ అర్జునరావును ఆదేశించిన మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు


శ్రీస్వామి వారి గోశాల (కృష్ణాపురం)

- జగనన్న ప్రభుత్వంలో గోవులకు పవిత్ర స్థానం
- గోశాల కూల్చి, గోవులకు నిలువ నీడ లేకుండా చేసింది చంద్రబాబు
- కృష్ణాపురం, గోశాల సబంధించి ఆరోపణలు పూర్తిగా అసత్యాలు
- దేవాలయాల్లో రాజకీయలకు తావులేదు

విజయవాడ : శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి దేవస్థానం, కృష్ణాపురం, గోశాల నందు ఉన్న గోవులకు సబందించి వస్తున్నటువంటి ఆరోపణలు పూర్తిగా అసత్యాలు అని మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రచార మాధ్యమాల లో వస్తున్నటువంటి ఆరోపణలు అసత్యాలు. కాలపరిమితి ముగిసిన తర్వాత పనివారలను మార్పు చేయడం వలన కొందరు వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగా అసత్య ప్రచారాలు చేస్తూ పవిత్ర గోశాల, దేవాలయాల ప్రతిష్ఠను దిగజారుస్తు న్నారన్నారు. గోశాలను, గోవులను పవిత్రంగా పూజిస్తున్నామన్నారు. దేవస్థానం పరిపాలనలో భాగంగా కాంట్రాక్ట్ ముగిసిన తరువాత అర్హులైన వారికి ఇవ్వడం జరగుతుందన్నారు.ఇందులో రాజకీయలకు తావులేదన్నారు. గోశాల సంరక్షణకు దేవస్థానం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గోశాలకు మూడు రోజల కిందట దాతలు ఇచ్చిన గోవులను పరిక్షించిన వైద్యుల సూచన మేరకు పాత గోశాలకు తరలించడం జరిగిందని, దీనిని సాకుగా చూపుతూ కొందరు కావాలనే రాజకీయ చేస్తున్నారన్నారు.. అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.సింహాచల దేవస్థానం, కృష్ణాపురం గోశాల సంబంధించి సిబ్బంది పాతవారిని తీసుకోవాలని దేవాదాయశాఖ ప్రత్యేక కమిషనర్ పి అర్జునరావు ను మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశించారు.

# మా మొర ఆలకించి - ఆదుకోండి

## - మండల రేషన్ డీలర్లు ఆందోళన



దేవరాపల్లి : కరోనా విపత్తు కాలంలో మా మొర ఆలకించి.. మమ్మల్ని ఆదుకోవాలని మండల రేషన్ డీలర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ఎఫ్ సీ గోడౌన్ వద్ద గురువారం డీలర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ డీలర్లకు కరోనా భీమా సౌకర్యం కల్పించాలని, కమీ షన్ బకాయిలు చెల్లించాలని, ఉచిత దిగుబడి సౌకర్యం కల్పించి న్యాయపరమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెత్సా రమేష్, రాజేష్, విశేశ్వర రావు, ఎం. శ్రీను, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చోడవరపు మూర్తి

పెదపూడి : ప్రజలకు మెరుగైన సేవలందించాలని రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చోడవరపు మూర్తి అన్నారు. పెదపూడి మండలం జి.మామిడాడ రోటరీ క్లబ్ 2020-21 సంవత్సరానికి గాను నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం స్థానిక క్లబ్ జిల్లాలో ఉత్తమ సేవా కార్యక్రమాలు అందించిన క్లబ్‌గా పేరొందిందన్నారు. నూతన కమిటీ మరిన్ని సేవలందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం పడాల సూరారెడ్డి అధ్యక్షుడిగా, భీమన రామ్మూరి కార్యదర్శిగా, పడాల లీలానంద శ్రీనివాస్‌రెడ్డి కోశాధికారిగా, మిగిలిని సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి, సబ్బెళ్ల వెంకటరెడ్డి, త్రినాథరెడ్డి, వీరవెంకటసుబ్బారెడ్డి, ఈశ్వరరెడ్డి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో విజయవంతంగా లాక్‌డౌన్ అమలు

## విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్.



విజయనగరం : విజయనగరం జిల్లాలో చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇతర వ్యాపార సంస్థలు, జిల్లా పాలన యంత్రాంగం తీసుకున్న స్వచ్ఛంద లాక్‌డౌన్ గురువారం విజయవంతంగా అమలయ్యింది. విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజ కుమారి విజయనగరం పట్టణంలో జూలై 16న పలు ఆర్టీసి కాంప్లెక్సు, బాలాజీ జం॥, న్యూపూర్ణ, మూడు లాంతర్లు, కోట జం॥, కన్యక పరమేశ్వరి కోవెల, నాయుడు ఫంక్షను హాలు, రైల్వే స్టేషను ప్రాంతాలను పర్యటించి, లాక్‌డౌను అమలు తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ బి.రాజకుమారిమాట్లాడుతూ కరోనా వ్యాధి వ్యాప్తి నియంత్రణకు ప్రజలు లాక్‌డౌను చేయాలని స్వచ్ఛందరగా నిర్ణయం తీసుకున్నందున, ప్రజలతో ఎవ్వరూ దురుసుగా ప్రవర్తించవద్దని పోలీసు అధికారు లను, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్పా బయ టకు రావద్దని, అనవసరంగా తిరిగి కరోనా వ్యాప్తికి కారకులు కావద్దన్నారు.ద్విచక్ర వాహనాలపై ఒక్కరు కంటే ఎక్కువ మంది తిరగవద్దని, అటువంటి వ్యక్తులు ఎవ్వరైనా కనబడితే వారికి కౌన్సిలింగు నిర్వహించాలని, ద్విచక్ర వాహనంపై ఒక్కరిని మాత్రమే అనుమతించి, మిగిలిన వాహనం దింపించి, పంపేయాలన్నారు. కరోనా తీవ్రత, వ్యాప్తి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పబ్లిక్ అడ్రసింగు సిస్టమ్‌తో ప్రచారం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మొదట్లో మనం కరోనా వ్యాధి రాకుండా ప్రజల సహకారంతో కట్టడి చేయగలిగామన్నారు. కానీ, మన నిర్లక్ష్యం కారణంగా ఇతర జిల్లాల్లో కంటే ఎక్కువ స్థాయిలో ప్రస్తుతం కరోనా వ్యాధి వ్యాప్తి జరుగు తున్నదన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇతర జిల్లాల్లో కేసులు సంఖ్య రెట్టింపు అయ్యేందుకు వారం రోజుల సమయం పడితే, మన జిల్లాలో ఒకటి రెండు రోజుల్లోనే కరోనా కేసుల సంఖ్య రెట్టింపు అవుతున్నాయన్నారు. ఇప్పటికైనా, ప్రజలు అప్రమత్తం కావాలని, కరోనా నియంత్రణకు మీవంతుగా అత్యవసర పరిస్థితుల్లో మినహా బయటకు రాకుండా పోలీసులకు, పరిపాలనా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఇంటిలో ఉన్నప్పటికి తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, ఎవరితోనైనా మాట్లాడినపుడు కనీసం ఆరడుగుల దూరం పాటించాలన్నారు. అంతే కాకుండా, వీలువైనన్నిసార్లు చేతులను సబ్బుతోను, నీరు, సబ్బు అందుబాటులో లేనపుడు శానిటైజరుతోను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రజలంతా సహకరించి, స్వచ్ఛందంగా లాక్‌డౌను నిబంధనలను పాటిస్తే, కరోనాను అదుపు చెయ్యవచ్చునని జిల్లా ఎస్పీ బి. రాజకుమారి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ వెంట విజయనగరం 2వ పట్టణ సిఐ డి. శ్రీహరిరాజు, ట్రాఫిక్ సిఐ టి.వి. తిరుపతిరావు, ఎస్ఐలు వాసుదేవ్, హరిబాబు నాయుడు, జియాద్దీన్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో వాటర్ ట్యాంకులు శుభ్రం


వాటర్ ట్యాంకులను శుభ్రం చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్ మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, పప్పుశెట్టిపాలెం పంచాయతీలో పప్పు శెట్టి పాలెం, నర్సింగబిల్లి, జానకి రాంపురంలో గల వాటర్ ట్యాంకు లను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ వల్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించా లని, భేతిక దూరం పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎస్ఎస్‌సిపిఓ మల్లికార్జునరెడ్డి



అనంతగిరి: అనంతగిరి మండలంలో జరుగుతున్న నాడు నేడు పనులపై ప్రధానోపాధ్యాయులతో బాలికల పాఠశాల 1 లో సమీక్ష సమావేశాన్ని ఎస్ఎస్ సిపిఓ మల్లికార్జునరెడ్డి నిర్వహించారు. జులై 31 నాటికి పనులు పూర్తి కావాలని లేకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో 300 కోట్లతో 1144 పాఠశాలలో పనులు జరుగుతున్నా యన్నారు ఏజెన్సీలో వంద కోట్లతో 384 పాఠశాలలో పనులు చేపడుతున్నా మన్నారు జరిగితే వెంటనే చర్యలు చేపడతామన్నారు. పాఠశాలలో పనులను పరిశీలించి కొన్ని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం వెంకట్రావు అప్పల నాయుడు పాల్గొన్నారు.

# చినుకుపడితే.. చిత్తడి చిత్తడి...


బురదమయంగా రహదారి

లంకెలపాలెం: ఏపీఐఐసీ, ఏడుమెట్ల మర్రిపాలెం,ఫార్మా నిర్వాసితుల గ్రామాలకు వెళ్లే రహదారి చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడిగా మారి ప్రమాదాలకు నిలయంగా తయారవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండురోజుల నుంచి కుండపోతగా వర్షం పడడంతో రహదారి మధ్యలో బురద పేరుకుపోవడం వలన ప్రజలు, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తు న్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో విద్యార్థులు, ఫార్మా ఉద్యోగులు, మర్రిపాలెం రైతులు ఈ రహదారి లోనే రాక పోకలు సాగిస్తుంటారు.

రాక పోకలు సాగిస్తుంటే జారిపోతు న్నామని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కాన్సర్ ఆస్పత్రి 3వ ముఖ ద్వారం వద్ద లారీలు అనధికారికంగా పెద్ద ఎత్తున పార్కింగ్ చేయడం వలన ఈ సమస్య తలెత్తుతుందని, వర్షాకాలం కావడంతో వాహన దారులు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకుని రహదారిని బాగు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



దేవరాపల్లి : మండలంలోని అన్ని ఎరువుల దుకాణాల్లో అనకాపల్లి వ్యవసాయ సహాయక సంచాలకులు ఎం. రామారావు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు అమ్మకాలు చేసిన డీలర్లు లైసెన్స్ లు కలిగి రెన్యూవల్ అయి ఉండాలన్నారు. అలాగే ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలన్నారు. నిర్ణయిత ధరలకు మాత్రమే అమ్మాలని, అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఎం. వాసుదేవరరావు తదితరులు ఉన్నారు.

# దేవరాపల్లిలో ఏడుగురికి కరోనా టెస్టులు



దేవరాపల్లి : మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన ఏడుగురికి కరోనా టెస్టు శాంపిల్స్ ను సేకరించినట్లు స్థానిక వైద్యాధికారిణి ఎస్. లలితా తెలిపారు. ఇటీవల కాశీపురం గ్రామంలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే, గురువారం మరో ఏడుగురి అనుమానితుల నుంచి టెస్టుల కోసం శాంపిల్స్‌ను చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామన్నారు. వీరిని ప్రత్యేక వైద్య బృందం తనిఖీ చేశారన్నారు.

# మొబైల్ కోవిడ్ పరీక్షలకు జిల్లాకు 5 బస్సులు

- ప్రతీ జిల్లాకు కోవిడ్ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ.కోటి విడుదల

- సంజీవని మొబైల్ కోవిడ్ పరీక్షల వాహనాలను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు







విశాఖపట్నం : ప్రతీ జిల్లాకు కోవిడ్ ఖర్చుల నిమిత్తం కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. చినవాల్తేరులో జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సంజీవని మొబైల్ కోవిడ్ టెస్టింగ్ వాహనాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు 5 బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, ఇందులో అనకాపల్లి డివిజన్ కు ఒకటి, నర్సీపట్నం డివిజన్ కు ఒకటి, పాడేరు డివిజన్ కు ఒకటి చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. సిటీలో రెండు బస్సులు ఉండి పరీక్షలు ఉంటాయని చెప్పారు. దేశంలో అత్యధిక కోవిడ్ పరీక్షలు చేసింది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక్కటి మాత్రమేనన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షలు పైగా కోవిడ్ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. కోవిడ్-19 కు వ్యాక్సిన్ వచ్చే వరకు శీఘ్రంగా టెస్ట్ లను నిర్వపించు నిమిత్తం మొబైల్ కోవిడ్ టెస్టింగ్ వాహలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రాణహాణి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, క్వారంటైన్ కేంద్రాల్లో నాణ్య మైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాల భద్రతకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రెవెన్యూ, పోలీసు, వైద్యాధికారులు, వాలంటీర్లు కోవిడ్ కట్టడికిరేయింబవళ్లు కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించి అందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. రాజ్యసభ సభ్యులు వి. విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్య, వైద్యాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కువ మంది కరోనా బారీన పడకుండా ఉండేందుకు టెస్టులు మరింత పెంచుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చొరవతో సంజీవని మొబైల్ కోవిడ్ టెస్టింగ్ వాహనాలను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాకు 5 బస్సులను ప్రభుత్వం కేటాయించడమైనదని, ఇందులో అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు డివిజన్ లకు ఒక్కొక్క బస్సు చొప్పున కేటాయించడమైనదని, సిటీలోరెండు బస్సులు శ్యాంపిల్స్ కలెక్షన్ సేకరిస్తాయని చెప్పారు. బస్సుకు ఒక్కొక్క వైపున 5 శ్యాంపిల్ కలెక్షన్ సెంటర్లు ఉండి ఒక బస్సులో మొత్తం 10 శ్యాంపిల్ కలెక్షన్ కేంద్రం ఉంటాయని చెప్పారు. సంజీవని మొబైల్ కోవిడ్ టెస్టింగ్ వాహనాలు సేవలను మారు మూల గ్రామాల ప్రజలు వినియోగించుకోవచ్చునని చెప్పారు. కంటైన్ మెంట్ జోన్ లో 80 శాతం వరకు పరీక్షలు చేయాలనే ఉద్దేశంతో మొబైల్ కోవిడ్ పరీక్షలు చేయవచ్చునన్నారు. బస్సులు సామర్థ్యం 10 మంది సిబ్బంది ఒకేసారి పరీక్షలు చేయడం వలన వందలాది పరీక్షలు చేయవచ్చునని, రోజుకు సుమారు 3 వేల నుండి 3500 వరకు పరీక్షలు చేయవచ్చునన్నారు. ర్యాపిడ్ టెస్టులు వలన 25 నుండి 30 నిమిషాల మధ్య పరీక్ష ఫలితం వెలువడే అవకాశం ఉందన్నారు. శ్వాబ్ కలెక్షన్ అనంతరం అప్ లోడ్ చేసుకొనే వెసులుబాటు ఉందన్నారు. రెండవ దశలో మరిన్ని బస్సులు వస్తాయని చెప్పారు. మొబైల్ కోవిడ్ పరీక్షలు చేయడానికి ప్రజలు అందుబాటులో ఉండాలన్నారు.



ఈ సమావేశంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, నగర పోలీసు కమీషనర్ రాజీవ్ కుమార్ మీనా, శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, శెట్టి ఫాల్గుణ, డిసిపి ఐశ్వర్య రస్తోగి, ఎఎంసి ప్రిన్సపాల్ డా. పి.వి. సుధాకర్, ఆర్డిఓ పెంచల కిశోర్, డిఎంహెచ్ఓ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు సంజీవని మొబైల్ కోవిడ్ టెస్టింగ్ వాహనాలను మంత్రి ప్రారంభించిన అనంతరం బస్సుని ఏర్పాట్లను పరిశీలించి మంత్రి, రాజ్య సభ సభ్యులు విజయసాయిరెడ్డి కోవిడ్ పరీక్షల అనంతరం మంత్రి బస్సులకు జెండా ఊపారు.

# పెద్ద నగరాలకు ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం

- మధురవాడలో విజయ సాయి రెడ్డి వెల్లడి - మధురమైన వాడగా మధురవాడను మారుస్తా

- త్వరలో మాజీ మంత్రి గంట అరెస్ట్ తప్పదు!.. - ఆగస్టు 15 న పేదలకు పట్టాలు

- జీవీఎంసీ ఎన్నికల్లో వియయం మాదే - ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే విశాఖకు రాజధాని



మధురవాడ, విశాఖను దేశంలో వున్నా అగ్ర నగరాలకు దీటుగా అభివృద్ధి చేసి తీరుతామని వైసీపీ రాష్ట్ర వ్యహారాలు ఇంచార్జి విజయసాయి రెడ్డి వెల్లడించారు. మహా విశాఖ జోన్ 1 పరిధి 7 వ వార్డులో అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి అవంతి, విశాఖ ఎంపీ సత్యనారాయణ తో కలిసి హాజరయ్యారు. ముందుగా సుమారు రొండు కోట్ల రూపాలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు అనంతరం నగరంపాలెం రోడ్డులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి అవంతి మాట్లాడుతూ తన 13 నెలల పాలనలో ఎక్కడ భూకబ్జాలు లేవని, వైఎస్సార్ సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖలోఒక్క గజం కూడా దోపిడీకి గురి కాలేదని ఇప్పటివరకు 400 కోట్ల విలువైన భూములు కాపాడగలిగాం అన్నారు. పారదర్శికంగా పాలనా అందిస్తున్నామని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా వున్నపుడు 350 కోట్లతో అభివృద్ధి చేసానని తెలిపారు, చంద్రబాబు పాలనంతా అవినీతి మయంమని వారి కాబినెట్ లోని మంత్రులు ఒక్కకారిగా అరెస్ట్ అవుతున్నారని త్వరలో మాజీ మంత్రి గంటను కూడా అరెస్ట్ చేస్తారని సంచలన వ్యాకులు చేసారు. పేదలకు ఇళ్లపట్టాలు విషయంలో చంద్రబాబు మోకాలు అడ్డుతున్నారని ఆరోపించారు. ఏదిఏమైనా ఆగస్టు 15 న పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చితీరుతామన్నారు అలాగే జీవీఎంసీ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాదిస్తుందని ధీమా వ్యక్థహం చేసారు, అనంతరం విజయసాయి రెడ్డి మాట్లాడుతూ విశాఖను గతంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయాంలో అభివృద్ధి చేసారని, ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో మరింత అభివృద్ధి దిశాగ చర్యలు చేపడుతున్నామన్నారు, పరిపాలన రాజధానిగా విశాఖను ఎన్నుకోవడంతో ఇంత కాలం వెనక పెద్ద ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు అలాగే విశాఖను దేశంలోని ఇతర మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి చేసి చూపిస్తామని అందుకు జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ కి పట్టం కట్టాలని తెలిపారు, అనంతరం వైస్సార్ సున్నా వడ్డీ కింద 5 కోట్ల16 లక్షల చెక్కును డ్వాక్రా మహిళలకు అలాగే 80 .30 లక్షల చెక్కును వైస్సార్ బీమా కింద 40 మంది మహిళలకు నేతలు అందజేశారు, ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, జీవీఎంసీ కమిషనర్ డా.సృజన, జోన్ 1 కమిషనర్ రాము, 7 వ వార్డ్ అధ్యక్షుడు పోతిన శ్రీనివాస్, పోతిన హనుమంతురావు, బొట్టా అప్పలరాజు, మారుతీ ప్రసాద్, వాంద్రాసి రవి, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరి బాబు, రమణ మూర్తి, పోతిన ఎల్లాజీ, పిళ్ళా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు సతీమణి గృహలక్ష్మి అకాలమరణనికి చింతిస్తూ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు నివాసానికి చేరుకొన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఉడా చైర్మన్ ఎస్.ఏ రెహమాన్, రీష రెహమాన్ తదితరులు, అనంతరం కూటికుప్పల గృహలక్ష్మి జీవిత విశేషాలతో కూడిన స్మృతి పధంలో శ్రీమతి గృహలక్ష్మి అనే ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం.



# కక్ష సాధింపు పేరుతో రాష్ట్రపతికి లేఖలా?



తాడేపల్లి: టీడీపీ ఎంపీలు ఉన్నవి లేనివి కలిపి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారని ఎమ్మెల్యే అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 52 పేజీల తప్పుడు లేఖను రాష్ట్రపతికి అందజేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి లేని పాలన అందిస్తుందన్నారు. చంద్రబాబు ఏడాదిగా ప్రభుత్వంపై బురద జల్లడమే కాకుండా పైగా వారిపై తాము కక్ష సాధింపు చర్యలు చేస్తున్నామని చెప్పి టీడీపీ నేతలు తప్పించుకోవాలని చూస్తున్నారన్నారని మండిపడ్డారు. ఆధారాలు లేకుండానే అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డిని అరెస్ట్ చేశారా.. నడిరోడ్డుపై ఒక వ్యక్తిని కిరాతకంగా నరకడంలో సహకరించిన కొల్లు రవీంద్రను వదిలిపెట్టాలా అని ప్రశ్నించారు. 151 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన అచ్చెన్నాయుడును ఏమి చేయకూడదా.. జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన అవినీతి రాష్ట్ర ప్రజలందరికి తెలుసు అన్నారు. ఎవరిమీద కక్ష సాధించాల్సిన అవసరం తమకు లేదని, విచారణలో అవినీతి బయటపడుతుందని తెలిసే టీడీపీ ఎంపీలు కక్ష సాధింపు పేరుతో రాష్ట్రపతికి లేఖలు ఇస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ రాష్ట్రానికి రావడానికి వీల్లేదని చంద్రబాబు గర్జించారన్నారు. జీవోలు ఇచ్చి వద్దన్న సీబీఐపై చంద్రబాబు ఎప్పుడు నమ్మకం కలిగిందని ప్రశ్నించారు. బాబు అందితే జుట్టు అందకపోతే కాళ్లు పట్టుకుంటారని విమర్శించారు. ఎన్నికలకు ముందు మోదీ జుట్టు పట్టుకోవాలని చంద్రబాబు చూశారు.. తర్వాత ఆయన కాళ్ల పట్టుకోవాలని బాబు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. తన అవినీతి నుంచి తప్పించుకునేందుకు చంద్రబాబు టీడీపీ ఎంపీలను బీజేపీలోకి పంపారన్నారు. కాళ్ల బేరం కోసమే టీడీపీ ఎంపీలు ఢిల్లీ పర్యటన చేసి రాష్ట్రపతిని కలిశారన్నారు. దొరికిన ఐదున్నర కోట్లు తనవేనని బంగారం వ్యాపారి అంటుంటే బాలినేని దేనని టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అది తనది కాదని బాలినేని శ్రీనివాసరావు అంటుంటే ఆయనపై చర్యలు తీసుకోమని టీడీపీ డిమాండ్ చేస్తోందని పేర్కొ?న్నారు. వారు ఏది చెబితే అది రాసే మీడియా ఉంది కదా అని టీడీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 2010లో 7 కోట్ల రూపాయలు కదిరిలో దొరికాయి, తర్వాత 7 కోట్ల రూపాయలు చంద్రబాబు కారు నెంబర్ ప్లేట్లు ఉన్న వాహనంలో దొరికాయి అయితే అప్పుడు చంద్రబాబు తన పదవికి రాజీనామా చేశారా? అని అంబటి ప్రశ్నించారు.

# తిరుమలలో వైభవంగా ఆణివార ఆస్థానం



తిరుమల: శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానంను తితిదే వైభవంగా నిర్వహించింది. తమిళనాడులోని శ్రీరంగం ఆలయం నుంచి తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి తీసుకొచ్చారు. మందిరంలోని బంగారు వాకిలి వద్ద ఘంటా మండపంలో ఉభయ నాంచారులతో కూడిన మలయప్పస్వామివారిని గరుత్మంతునికి అభిముఖంగా ఆశీనులు చేసి పాలు, తేనె, పచ్చ కర్పూరం, సుగంధమైన పరిమళాలతో అభిషేకాలు నిర్వహించారు. ఇదే సమయంలో గర్భాలయంలోని శ్రీవారి మూలమూర్తి ఎదుట.. గత ఏడాది పొడవునా ఎంత ఆదాయం వచ్చింది, అందులో భక్తుల అవసరాలు, దేవస్థానం అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేసింది తితిదే అధికారులు, అర్చకులు లెక్కలు చెప్పారు. ఆదాయ వ్యయాల నివేదన పూర్తయిన తర్వాత అర్చకులు పెద్దజీయర్, చిన్న జీయర్, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ 'లచ్చన' అనే తాళపు చెవిని మూలవిరాట్టు పాదాల చెంత ఉంచారు. ఈవో సమక్షంలో తితిదే ఖజానాకు జమచేయడంతో నూతన లెక్కలు ప్రారంభమయ్యాయి. ఆణివార ఆస్థానంను పురస్కరించుకుని ఆలయాన్ని సుందరంగా అలంకరించారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com